ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 13, జనవరి 2024 16 పేజీలు



# భద్రాద్రి దేవస్థానంకు చేరిన అయోధ్య రాముల అక్షింతలు



16వ పేజీలో...

# కుప్పకూలిన గ్రంథాలయం



2వ పేజీలో...

## అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి తుమ్మల

## ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్

ఖమ్మం, జనవరి 12, ప్రభాతవార్త ః

ఖమ్మంలో నగరంలోని ఆర్అండ్బి గెస్ట్ హౌస్ ఎదురుగా ఉన్నజిల్లా గ్రంథాలయం శుక్రవారం ఉదయం ఒక్కసారిగా పేకమేడలా కుప్ప కూలిపోయింది. దీంతో స్థానికులు భయంతో పరుగులుపెట్టారు. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. ఈ గ్రంథాలయంలో రోజుకు 50 మంది ఉదయమే పాఠకులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ బిల్డింగ్ సుమారు 45సంవత్సరాల క్రితం నిర్మించారు. సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను అప్రమత్తం చేశారు.

ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్



2 లో..

# రేటులో తేడా వస్తే.. తాటతీస్తా

- ఇష్టంవచ్చినట్లు ధరలు తగిస్తే చర్యలు
- క్వాలిటీ మిర్చి తక్కువ ధర కొనుగోలుపై ఆగ్రహం
- మార్కెట్ను నిత్యం పర్యవేక్షించాలని ఆదేశాలు
- హుటాహుటీనా రాష్ట్రష డైరెక్టర్ రావాలని హుకుం జారీ
- మిర్చి మార్కెట్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి తుమ్మల



ప్రభాతవార్త ఖమ్మం, జనవరి 12:

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ను రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ జరుగుతున్న పరిణామలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వయంగా మార్కెట్లో మంత్రి కొన్ని గంటల పాటు కలియతిరిగి అక్కడ నెలకొని



2 లో..

# కంపెనీ చట్టాలు ఫెడరేషన్కి వర్తిస్తాయా ?

- సిఎస్ఆర్ నిధుల ఖర్చుకి నియంత్రణ ఉండదా
- సమాఖ్య ఆదాయాన్ని ఎక్కడైనా వినియోగించే వీలుందా
- గ్రాంటిన్ ఎయిడ్ ఉన్నందుకు ప్రభుత్వ ఆడిటింగే జరగాలి
- ఆయిల్ఫెడ్లో మళ్ళీ అయోమయ వాదనలు

అశ్వారావుపేట-ప్రభాతవార్త

తెలంగాణా నూనెగింజల సమాఖ్య "సిఎస్ఆర్" పేరిట పెడుతున్న ఖర్చుపై ఇప్పుడు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కమ్యునిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్ తో పిలవబడే ఈ నిధి మంజూరు రకరకాల వాదనలకు దారితీసింది. వనసర్తి కలెక్టరేట్-యాదాద్రి జిల్లా తదితర ప్రాంతాల్లో అనేక ప్రజాహిత కార్యక్రమాలకు రూ.కోటికి పైగా ఆయిల్ఫెడ్ ఖర్చు చేసినట్లు తెలుస్తున్నది. ప్రభుత్వ హాస్పిటల్ భవనాలు, కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో గార్డెనింగ్.,ఇలాంటి వన్నమాట. ఐతే పామాయిల్ రైతుల్లో

# ప్రణాళికాబద్దంగా బడ్జెట్ రూపకల్పన చేయాలి: కలెక్టర్

3లో...



# సంక్రాంతికి.. సై



2వ పేజీలో...

## ఆంధ్రా సరిహద్దులో పందాలకు నిర్వాహకుల ఏర్పాట్లు

సత్తుపల్లి,జనవరి 12, ప్రభాతవార్త:

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ వస్తుందంటే ముఖ్యంగా చిన్నా, పెద్ద తార తమ్య బేధాలు లేకుండా చంకలో కోడి పుంజులు పెట్టుకొని ఆనవాయితీగా వస్తుంది.తెలంగాణ రాష్ట్రంలో ఈ కోడి పందాల నిర్వహణకు పోలీసులు అనుమతులు నిరాకరిండంతో ఈ ప్రాంతాలకు చెందిన పందెం రాయుళ్లంతా ఆంధ్రా ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ప్రాంతాలకు వెళ్లడం జరుగుతుంది. సత్తుపల్లి నియోజకవర్గం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం సరిహద్దు పశ్చిమ, కృష్ణ; ఎన్టీఆర్

## రేటులో తేడా వస్తే తాటతీస్తా

(మొదటి పేజీ తరువాయి..)

వున్న పరిస్థితులు, రైతులు నష్టపోతున్న తీరుతెన్నులను కళ్లారా చూసిన వారి గోడును వెలిబుచ్చారు. స్వయంగా మిర్చి కాయలు పరిశీలించిన మంత్రి నాణ్యతవున్న కాయలకు ధరలు తగ్గించి ఇస్తున్న వ్యాపారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్‌లో ప్రతి మిర్చిలాట్‌ను పరిశీలన చేసిన మంత్రి కమీషన్‌దారులను హెచ్చ రించారు. గత వారం రోజుల క్రితం మార్కెట్‌లో జరుగుతున్న లోపాలు, రైతులు నష్టపోతున్న వాటిని సరిదిద్దాలని ఆదేశించినప్ప టికీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కావడంపట్ల మండిపడ్డారు. రైతులు మోస పోతున్న తరుణ ంలో సమన్వయం చేసుకో వాల్సి న అధికార యంత్రాగం ఏం చేస్తుందని ప్రశ్నించా రు. రేటులో తేడావస్తే తాటతీస్తానని ఇష్టం వచ్చినట్లు ధరలు తగ్గిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. హైదారాబాద్‌లో వున్న రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ ఖమ్మం రావాలని అక్కడికక్కడే హుకుం జారీ చేయడంతో ఆగమేఘాలమీద ఆమె మంత్రి తుమ్మలను కలిసి ఇక్కడజరుగుతున్న తీరుతెన్నులను వివరించారు. దీనితో మండిపడ్డ మంత్రి అసలు అధికారులు ఏం చేస్తున్నారని నిలదీశారు. వరంగల్ మార్కెట్‌లో ఖమ్మం మార్కెట్‌లో మిర్చి కొనుగోళ్లలో ధర వ్యత్యాసం ఎందుకు జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజూవారీగా ప్రధాన మార్కెట్ ఎన్నివేల మిర్చి బస్తాలు వస్తున్నాయి వాటిని లాట్‌లవారీగా ఏర్పాటు చేసి జెండా పాట ఎందుకు నిర్వహిం చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే ఖమ్మం మార్కెట్‌కు చెడ్డపేరు తీసుకువస్తే సహిం చే ప్రసక్తి వుండదని రైతుల కంట కన్నీరును తాను ఇంతవరకు ఎన్నడూ చూడలేదని స్వయంగా మార్కెట్ మొత్తం పరిశీలించిన అనంతరం ఇంత దుర్భర పరిస్థితి నెలకొనడం పట్ల అధికారుల్ని తీవ్రంగా మందలించారు. మార్కెట్‌లో మూడువేల పైచిలుకు 34వేల లాట్లు ఏర్పాటుచేసి 24వేల లాట్లు మాత్రమే కొనుగోలు చేయడం ఏంటని మంత్రి ప్రశ్నించారు వ్యాపారులు తూకాలలో మోసంచేస్తు కొర్రీలు పెడుతూ రైతుల్ని దోచుకోవడం ఎంతవరకు సబబు అని అసహానం వ్యక్తం చేశారు. ఉదయం నుంచీ సాయంత్రం వరకు మార్కెట్‌లో చవిచూసిన సంఘటనలపై రాష్ట్ర డైరెక్టర్ లక్ష్మీబాయి వరంగల్ సహాయ సంచాలకులు సాయంత్రం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించి జరిగిన పరిణామలపై సమీక్షించారు.

తిరిగి రాత్రి 9గంటలవరకు సంచాలకురాలు ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్‌పర్స న్ చాంబర్ కార్యలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి తీసుకోవాల్సి న జాగ్రత్తలపై పలుసూచనలు చేశారు. మంత్రి తుమ్మల మార్కెట్‌లో కాలుమోపిన దగ్గరనుంచి తిరిగి వెళ్లేవరకు అధికారులును ప్రశ్నించిన ప్రతి అంశానికి సరైన రీతిలో సమాధానం రాకపోవడంతో ఏం చేయాలో తోచక నీళ్ల నమిలారు ఖమ్మం మార్కెట్ ఏర్పడిన తరువాత ఇన్ని గంటల పాటు మంత్రి రైతులతో మమేకమై గడిపిన తీరు పలు అంశాలు ప్రస్తావనకు రావడంతో ఎవరి మీద వేటు పడుతుందో అన్న ఆందోళనలో అధికారుల ముఖాల్లో వ్యక్తమైంది

## నష్టపోతున్నాం.. కనికరించండి

- సరైన మార్కెట్ సదుపాయం లేక ఇక్కట్లు
- అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవట్లేదు
- ఇల్లందు క్రాస్ రోడ్డు రైతు బజారును పునరుద్ధరించాలి
- సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ఆదేశాలు
-తుమ్మలకు కూరగాయల వ్యాపారుల గోడు

**రఘునాథపాలెం ప్రభాతవార్త, జనవరి 12:**

గత పాలకులు బలవంతంగా ఇల్లందు క్రాస్‌రోడ్డులో ఉన్నటువంటి రైతుబజార్‌ను ఖాళీ చేయించడంవల్ల మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కూరగాయల వ్యాపారం మీద ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు వారి గోడును వెలిబుచ్చారు. శుక్రవారం రఘునాథపాలెం మండలానికి చెందిన కూరగాయలు పండించే రైతులు వారి సమస్యలను స్వయంగా మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం పొలాలు కౌలుకు తీసుకొని ఆరుగాలం కష్టపడి కూరగాయలు పండిస్తున్న తమకు మార్కెట్‌లో సదుపాయాలు కొరవడి వినియోగదారులు కొనుగోలు చేయడానికి దూరంగా వుండటం వల్ల నష్టపోతున్నామని వారి ఆవేదనను మంత్రి ఎదుట వెలిబుచ్చారు.అందరికీ అందుబాటులో వున్న పాత మార్కెట్‌ను తొలగించి కొత్తగా నిర్మించిన ఇంటిగ్రేటెడు మార్కెట్‌లోకి తమనుబలవంతంగా పంపి వ్యాపారం చేసుకోమని తీసుకున్న నిర్ణయం వల్ల పెట్టుబడి లాభాల మాట ఎలా వున్న క్రమవిక్రయాలు జరుగక నష్టాలు జరుగుతున్నాయని వివరించారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ గురించి పలుమార్లు ప్రభుత్వ అధికారులకు మొరపె ట్టుకున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని తెలిపారు. దీనిపై స్పందించిన తుమ్మల వ్యాపారుల సమస్యలను సానుకూలంగా విన్న అనంతరం వారితో ముఖా ముఖంగా చర్చించి ఇల్లందు క్రాస్ రోడ్ లోని రైతు బజార్ తిరిగి కొనసాగించడానికి సాధ్యాసాధ్యాలను స్వయంగా వెళ్లి పరిశీలించి తనకు నివేదిక సమర్పి ంచాలని అధికార యంత్రాగాన్ని ఆదేశించారు.

## కంపెనీ చట్టాలు ఫెడరేషన్‌కి వర్తిస్తాయా ?

(మొదటి పేజీ తరువాయి..)

ఈ పర్యవసానాలు అనేక సందేహాలను కలిగిస్తున్నా యి. అశ్వారావుపేట-అప్పారావుపేట ల్లో ప్రాసెసింగ్ యూనిట్లు ఉండగా, ఈ ఫ్యాక్టరీ ప్రభావిత ప్రాంతాల్లో మాత్రమే "సిఆర్ఎస్" నిధులు ఖర్చు చేయాలా ? లేక.. ,కంపెనీ చట్ట నిబంధనల ప్రకారం రాష్ట్రంలో ఎక్కడైనా ఖర్చు చేయచ్చా? ఈ ప్రశ్న ఇప్పుడు అందరి నీ దెయ్యా ంలా పట్టి పీడిస్తున్నది. టిఎస్ ఆయిల్‌ఫెడ్ ఉన్నతా ధికారులు ఈ రూల్ పొజిషన్స్ చూసుకోకుండా ఇలా నిధుల మంజూరు ఇస్తారా అంటే ఇవ్వరు. వాళ్ళకే దో వెసులుబాటు ఉండే ఉంటుంది. కానీ చట్టాల కోణం లో పరిశీలించినప్పుడు మాత్రం ఎక్కడో ఏదో కుడికన్ను అదురుతున్నదంటూ సీనియర్ రైతు సంఘ నాయకులు కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. దీనిపై ఒక అధ్యయనం చేద్దాం.

### కంపెనీ ఏక్ట్ ఫెడరేషన్‌కి వర్తిస్తుందా ?

ఓకంపెనీ చట్టం కింద "సిఎస్ఆర్" నిధులను ఎక్కడైనా ఖరు ్చ చేయవచ్చు. దీనికి ప్రాంతాల నిబంధన లేదంటున్నారు. ఇదే ప్రాతిపదికన ఆయిల్‌ఫెడ్ కూడా తమ నిధులను రాష్ట్రంలోని అనేక చోట్లకు అందించి ఉండవచ్చు. కానీ "తెలంగాణా నూనె గింజల సమాఖ్య" అనేది "సహకార చట్టం ప్రకారం" రిజిస్టర్ అయింది. కాబట్టి కంపెనీలాస్ మాదిరి ఇక్కడా ఆ నిధుల ఖర్చుకి స్వేచ్ఛ ఉంటుందా అంటే ఉండదనే భావనలు వ్యక్తమవుతున్నాయి. "రిజిస్ట్రేషన్ నెంబర్: టిఎబి.322అండర్ ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సొసైటీ ఏక్ట్-1964(ఎడాప్టెడ్‌బై తెలంగాణా గవర్నమెంట్) ద్వారా రిజిస్టర్ అయింది. రైతులెవరూ నేరుగా భాగస్వాములు కానందున రిజిస్ట్రేషన్ సమయంలోనే ఆర్‌సిఎస్ అభ్యంతరం పెట్టారట. సరే ఏదో ఐపోయింది. ఇది సహకార చట్టంకిందనే ఉంది. దీనికి కంపెనీ చట్టాలు వర్తించవని అంటున్నారు. ఇదొక అంశం. ఇక రెండో ముఖ్యమైన అంశం ఒకటున్నది.

### ఫెడరేషన్ కంపెనీ కింద కన్వర్ట్ అయిందా?

ఓ రాజకీయ ప్రముఖుడు ఒక కీలక విషయాన్ని కొందరు రైతునాయకుల వద్ద ప్రస్తావించారు. పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ సమయంలో రుణాన్ని పొందిన సందర్భంలో ఆయిల్‌ఫెడ్‌ని "కంపెనీకింద" కన్వర్ట్ చేశారని అందువల్ల వీళ్ళు తమ సిఎస్ఆర్ నిధులను ఖర్చు చేయడానికి వాళ్ళకి పూర్తిస్వేచ్ఛ ఉంటుందని, ఇందులో పరిమితులు ఉండవని, రైతుల వాటా కూడా తగ్గుతుందన్నారు. దీంతో అసలు ఇది నిజమా ఒకవేళ నిజమే అయితే సగటు పామాయిల్ రైతు నెత్తిన పిడుగు పడ్డట్టే కదా అనే సంశయాలు మొదలయ్యాయి. సిఎస్ఆర్ నిధుల మాట దేవుడెరుగును.,రైతు భాగస్వామ్యమే కనుమరుగౌతుంది కదా. ఆకారణంగా ఈ అంశంమీద అధ్యయనం చేయగా ఈవార్త వాస్తవం కాదని, ఫెడరేషన్ ఫెడరేషన్‌లానే ఉన్నదని తేలింది. ఎందుకో గమనిద్దాం. ఒకవేళ కంపెనీ చట్టం కింద కన్వర్ట్ చేస్తే కనుక "ఖచ్చితంగా భాగస్వాములు ఉండాలి". "షేర్‌క్యాపిటల్ చూపించాలి" ఇక్కడ అవేమీ లేవు. కంపెనీ లకు "ఎన్‌డిడిబి-ఎన్‌సిడిసి-నాబార్డ్" వంటి సంస్థలు రుణాలు ఇవ్వవు. ఈమధ్యన ఫెడరేషన్ వారు ఫ్యాక్టరీ నిర్మాణాల కోసం ఈ సంస్థలనుంచే లోన్స్ పొందాయి. సహకార రంగంలోని నిధులను ప్రజాహిత కార్యక్రమా లకు వినియోగించే అంశంలో పరిమితులు ఉంటాయ నడానికి ఒక ఉదాహరణ ఉన్నది. ఆమధ్యన ఖమ్మంలో ఒక ఆసుపత్రిని నిర్మిస్తే దీనిపై ఎంత రాద్ధాంతం మొదలయిందో ఉమ్మడి జిల్లా వాసులకు తెలియంది కాదు. ఈ నేపధ్యంలో సహకార రంగంలోని సిఎస్ఆర్ ఫండ్స్ ఖర్చు విషయంలో ఎంతోకొంత స్వీయని యంత్రణ అనివార్యమని దీన్నిబట్టి అర్థమవుతుంది. చివరిగా ఇంకోటేమంటే "సహకార చట్టం కింద రిజిస్టర యిన ఫెడరేషన్‌ని కంపెనీకిందకి కన్వర్ట్ చేయడం కష్టమట". అందువల్ల తెలంగాణా ఆయిల్‌ఫెడ్ అనేది పూర్తిగా సహకార చట్టంలోనిదే. కంపెనీ ఏక్ట్ లోని వెసులుబాట్లు ఇక్కడ చెల్లవనేది వాదన. అప్పారా వుపేట పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణమప్పుడు ప్రభు త్వం కొంత నగదుని "గ్రాంట్‌ఇన్‌ఎయిడ్" గా ఇచ్చింది. కాబట్టి సర్కార్ సొమ్ములున్నందున ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రైవేటు ఆడిటర్లు ఆడిటింగ్ చేయకూడదనే నిబంధన విధిగా పాటించాలనే వాదనా ఉన్నది.

## జిల్లా అధికారుల నిర్లక్ష్యంతోనే గ్రంధాలయ భవనం కూలింది

-పీడీఎస్‌యూ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం నగరంలో కూలిన గ్రంధాలయ భవనాన్ని శుక్రవారం పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజాద్, జిల్లా కార్యదర్శి వెంకటేష్‌లు, జిల్లా నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల నిరుద్యోగుల ప్రాణాలతో జిల్లా అధికారులు చెలగాటమాడుతున్నారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ వారిపై ఆవేదన వ్యక్తం చేశారు. భవనం కూలిన సమయంలో ఎవరైనా విద్యార్థులు ఉండి ఉంటే ప్రమాదానికి ఎవరు బాధ్యత వహించేవారని వారిని ప్రశ్నించారు. పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో జరిగిన ఘటనపై అధికారుల దృష్టికి తీస్కోని వెళ్లగా సరైన సమయానికి జిల్లా అధికారులు స్పందించలేదన్నారు. ఖమ్మం జిల్లా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించి ఘటన స్థలాన్ని పరిశీలనకు వచ్చినా సందర్భంలో పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో సమస్యలను వారి దృష్టికి తీస్కోనివెళ్ళగా స్పందించిన వ్యవసాయ శాఖ మంత్రి తక్షణమే సహాయక చర్యలు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ని, జిల్లా అధికార యంత్రాంగ దృష్టికి తీస్కోని వెళ్ళరాన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు జిల్లాలో ఉన్న లైబ్రరీలో అనేక మంది నిరుద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అలాగే లైబ్రరీలో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలని, కూలిన బిల్డింగ్ స్థానంలో నిరుద్యోగులకు అనుకూలంగా నూతన బిల్డింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా నాయకులు సందీప్, ఉదయ్, ప్రవీణ్, నరసింహా, లైబ్రరీ విద్యార్థులు రమేష్, గోపి, చంద్ర నాయక్, శ్యామ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుప్పకూలిన గ్రంథాలయం

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా గ్రంథాలయంలోని పాత బ్లాకు శుక్రవారం ఉదయం 9:30గంటల ప్రాంతంలో కూలిపోయినట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. సంఘటన స్థలాన్ని కలెక్టర్, పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... గ్రంథాలయ భవనంలోని ఒక బ్లాకు కూలిన సంఘటనలో ఏలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. ఇట్టి విషయమై వదంతులను ప్రజలు నమ్మవద్దని ఆయన అన్నారు. నష్టం ఏలా...? ఎంతమేర జరిగింది...? ఇంజనీర్లతో అంచనా వేస్తామని, కాబట్టి ఇట్టి ప్రక్రియ జరుగు వారం రోజుల పాటు గ్రంథాలయ ప్రాంగణానికి పాఠకులు, వారి భద్రత దృష్ట్యా ఎవరూ రావద్దని కలెక్టర్ తెలిపారు. ఈ వారం రోజుల పాటు పాఠకులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన అన్నారు. కూలిపోయిన బ్లాక్, దానికి ప్రక్కనే ఉన్న పాత భవనం అంతా కూల్చి వేసి, నూతన నిర్మాణం చేపడతామన్నారు. రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నూతన భవన నిర్మాణానికి అంచనాలు రూపొందించి, పిల్లలకు మంచి భవన నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. సంఘటన సమయంలో గ్రంథాలయంలో గత సంవత్స రం రూ. 25లక్షలతో నిర్మించుకున్న నూతన రీడింగ్ బ్లాకులో సుమారు 150మంది పాఠకులు ఉన్నారని, కూలిన పాత బ్లాకు వాడకంలో లేకపోవడంతో ఏలాంటి ప్రాణ నష్టం జరగలేదని కలెక్టర్ అన్నారు. పాత భవనం కూలిన దృష్ట్యా, కొత్త బ్లాకుపై ప్రభావం గురించి ఇంజనీర్లతో తనిఖీ చేయిస్తామన్నారు. ప్రజలు, కవరేజ్ కోసం పాత్రికేయులు కూలిన భవనం దగ్గరకు వెళ్ళి, ప్రమాదం తెచ్చుకోకూడదని ఆయన అన్నారు. చుట్టూ బ్యారికెట్లు ఏర్పాటు చేసి రక్షణా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్యవేక్షణలో పాత భవనం కూల్చివేత, వ్యర్థాల తొలగింపు ప్రక్రియ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.

## సంక్రాంతికి.. సై

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాల సరిహద్దుల్లో ఉండటంతో పందాలకు వెళ్లడానికి ఇప్పటి నుండి ందాల నిర్వాహకులు సన్నద్ధమవుతున్నారు. సరిహద్దుల్లోని చింతలపూడి మండలం, చింతంపల్లి, రాఘవాపురం, చాట్రాయిమండలం, జనార్ధనవరం,తిరువూరు మండలంలో కాకర్ల, తిరువూరు, జంగారెడ్డి గూడెం మండలంలో శ్రీనివాసపురం తదితర ప్రాంతాల్ల కోడిపందాలు నిర్వహించడానికి నిర్వాహకులు ప్రదేశాలు సిద్ధ చేసుకున్నట్లు సమాచారం. సంక్రాంతి పండుగ మూడు రోజుల పాటు పై జిల్లాల్లోని ప్రదేశాల్లో కోడి పందాలతో పాటు పేకాట స్థారవాలు ఏర్పాటు చేస్తుండటంతో ఈ ప్రాంతానికి చెందిన వారు పండుగ మూడు రోజులు వరుసగా వెళ్లడం జరుగుతుంది. కోడి పందాలు చూసేందుకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూట్టు ఇనుప మెస్‌లతో బిరులు ఏర్పాటు చేసి పందాలు పగలే కాకుండా రాత్రులు కూడా చేసేందుకు ఫ్లెడ్ లైట్లు ఏర్పాటు చేసి ఆంధ్రా నిర్వాహకులు పెద్ద ఎత్తున పందాలు నిర్వహిస్తుంటారు.

### పందాలకు " సై " అంటున్న కోడి పుంజులు :

తెలుగు రాష్ట్రాలలో మూడు రోజులు పండుగ సంక్రాంతి వస్తుందటే కోడి పుంజులు పెంచి అమ్మే వారు వీరితో పందాలు నిర్వహించే వారు సైతం జాతి కోడి పుంజులను పెంచుతుంటారు. కోడి పుంజులు పందెం వేయాలంటే ఏడాది కాలం పైగా కోడి పుంజులను చంటి పిల్లలను పెంచినట్లే విక్రయదారులు పెంచుతారు. ఈ కోడి పుంజులకు వర్ణకు ఎన్ని పేర్లు ఉంటాయో ఈ కోడి పుంజుల రకాలు ఉంటాయి. వీటిలో డేగ, కాకి డేగ, కోడి కాకి, కాకిడేగ పర్ల, నెమలి, పచ్చకాకి, చెక్కెర,అబ్రాస్, రసంగి, సీతువ, పింగలి, ఇలా తదితర రర రకాల కోడి పుంజులను పెంచుతుంటారు. ప్రస్తుతం రెచ్చువాటం రకం కోడి పుంజులకు డిమాండ్ ఎక్కువగా ఉన్నట్లు విక్రయ దారులు తెలిపుతున్నారు. పందెం దారులు ఎక్కువగా కాకిడేగ, కోడి నెమలి, పచ్చ కాకులకు డిమాండ్ ఉంటుందని పేర్కొంటున్నారు. సత్తుపల్లి మండలం, సిద్దారం గ్రామంలో రండేళ్లగా జాతి పుంజులను పెంచుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లోని పందెగాళ్లకు విక్రయిస్తున్నారు. ఒకొక్క పుంజు విలువ రూ. 20 వేల నుండి రూ. 1 లక్ష వరకు విక్రయిస్తున్నారు. ఇక్కడ కొన్న కోడి పుంజు ఏ బరిలో దించినా గెలిసి తీఉతుందనే నమ్మకంతో ముఖ్యంగా ఆంధ్రాలోని తిరువూరు, చింతలపూడి తదితర ప్రాంతాలకు చెందిన వారు ఇక్కడకు వచ్చి పుంజులు కొనుక్కుంటారు. పుంజులు బలంగా ఉండటానికి సోల్లు, సజ్జలు, వరి మేత, తమలపాకు, బాదంపప్పు, కోడి గుడ్డు వంటి బలమైన ఆహారాన్ని పుంజులకు పెట్టి పెంచుతున్నామని విక్రయ దారులు ప్రభాతవార్తకు తెలిపారు.

## 10 మండలాల స్థాయి క్రీడలు ప్రారంభం

**బోనకల్, జనవరి 12, ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని అమ్మ ఫౌండేషన్, ఆళ్లపాడు యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 10 మండలాల స్థాయి క్రీడా పోటీలను బోనకల్ తహసీల్దార్ పొన్నం చందర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కందుల పాపారావు, ముఖ్యఅతిధి ఆళ్లపాడు ఎంపిటిసి పారా శ్రీదేవి, కాంగ్రెస్ నాయకుల పారా వెంకట మోహన్‌రావు, బుంగ రాములు, మలాది లింగయ్య, తోటకూర వెంకటేశ్వరరావు, నార్సి ంగుల నరేష్, మందడపు రవి, వెంకట్రావ్, నాగభూషణం, మరీదు ప్రసాద్, వేల్పుల రమేష్, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# క్షమాభిక్ష పిటీషన్‌పై వరంగల్ జైళ్ళ డిఐజి రికార్డుల పరిశీలన

తల్లాడ, జనవరి 12, ప్రభాతవార్త

తెలిసీ తెలియని వయసులో తన కుమారుడు చేసిన తప్పుకు క్షమాభిక్ష పెట్టాలని తల్లి ఆవేదనకు స్పందించిన కోర్టు రికార్డులు పరిశీలించాలని వరంగల్ జోన్ జైళ్ళ డిఐజి సంపత్‌కుమార్‌ను కోర్టు ఆదేశించింది. 1996లో జరిగిన ఈ సంఘటన అప్పట్లో సంచలనం కలిగించింది. వివరాల్లోకి వెళితే.. అన్నారుగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న ఓ మైనర్ బాలికపై అదే పాఠశాలలో చదివిన పులి రామారావు అనే యువకుడు అత్యాచారం ఆపై హత్య చేసి శవాన్ని ఇంటి పై కప్పు భాగంలో ఉంచడంతో కొన్ని రోజుల అనంతరం దేహం దుర్గంధం వెదజల్లడంతో పోలీసులు రంగంలోకి దిగి నిందితుడిపై అత్యాచారం, హత్యా కేసు నమోదు చేయగా నిందితుడిపై ఋజువు కావడంతో రామారావుకు జీవిత శిక్ష విధించింది. దాదాపు 22 సంవత్సరాలకు పైగా జైలు జీవితం గడిపిన రామారావు తల్లి వృద్దాప్యంతో బాధపడుతూ తన కుమారుడు తెలిసీ తెలియని వయసులో చేసిన తప్పుకు శిక్ష అనుభవించాడని వృద్దాప్యంలో ఉన్న తనకు సేవ చేయడం కోసం తన కుమారుడికి క్షమాభిక్ష పెట్టి విడుదల చేయాలని కోర్టును ఆశ్రయించగా దీనిపై విచారణకు ఆదేశించింది. దీంతో డిఐజి జిల్లా పరిషత్ పాఠశాలలో తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులను తహశీల్దార్ వి. రవికుమార్ ఆధ్వర్యంలో పరిశీలించి, తహశీల్దార్ నుండి నివేదిక తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కారాగార పర్యవేక్షణాధికారి శ్రీధర్, డిప్యూటి జైలర్ హనుమంతరావు,ఎస్సై పి.సురేష్ పాల్గొన్నారు.



# అర్ధసెంచరీతో అదరకొట్టిన లక్ష్మీధరన్

## -ఉత్కంఠ భరితంగా సాగిన లక్ష్మీపురం క్రికెట్ టోర్నమెంట్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::

బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో జరుగుతున్న సతీష్‌రెడ్డి మెమోరియల్ క్రికెట్ కప్ -2024 టోర్నమెంట్ మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌కు చెందిన అంబేద్కర్ గ్రీన్ లెవెన్ క్రికెట్ జట్టు సభ్యుడు తోకల లక్ష్మీధరణ్ అర్ధ సెంచరీతో అదరకొట్టారు. శుక్రవారం ముత్యాలమ్మ 11 (రెడ్డిపాలెం), అంబేద్కర్ గ్రీన్ 11(బూర్గంపహాడ్) జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన రెడ్డిపాలెం జట్టు బౌలింగ్ చేపట్టింది. మొదట బ్యాటింగ్ చేసిన అంబేద్కర్ గ్రీన్ 11 (బూర్గంపహాడ్) జట్టు తన నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 105 పరుగులు



సాధించింది. కాగా ఈ జట్టులో తోకల లక్ష్మీధరణ్ 28 బంతుల్లో 53 పరుగులు చేసి తన సత్తాను మరో సారి చాటాడు. కాగా 28 బంతుల్లో 4 సిక్సులు, మూడు ఫోర్ల సహాయంతో లక్ష్మీధరన్ 53 పరుగులు సాధించారు. అలాగే జట్టులో రేవంత్ 19 పరుగులు, వినయ్ 15 పరుగులు, జట్టు కెప్టెన్ రాజేష్ 6 పరుగులు సాధించారు. అనంతరం 106 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన ముత్యాలమ్మ 11 (రెడ్డిపాలెం) 8 ఓవర్లలో ఆలౌట్ నష్టానికి 57 పరుగులు చేసి ఓటమి చవిచూసింది. బౌలింగ్ విభాగంలో ఒకే ఓవర్‌లో టి.సతీష్‌కుమార్ మూడు వికెట్లు సాధించి జట్టును గెలుపు దిశగా నడిపించాడు. అలాగే జట్టులో కే.రాజేష్ 3 వికెట్లు, టీ.దుర్గాప్రసాద్ మూడు వికెట్లు, కే.రేవంత్‌రెడ్డి రెండు వికెట్లు, కే.సాయికిరణ్ రెండు వికెట్లు సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. దీంతో అంబేద్కర్ గ్రీన్ లెవెన్ (బూర్గంపహాడ్) జట్టు 48 పరుగులతో విజయం సాధించింది. జట్టులో అర్ధ సెంచరీతో తన సత్తా చాటిన తోకల లక్ష్మీధరన్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ట్రోఫీని నిర్వాహకులు అందజేశారు.

# పేదవారికి ఇంటి స్థలం,సాగు భూమి ఇవ్వాలి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలంలోని చంద్రపుల్లారెడ్డి నగర్, సుందరయ్య నగర్ వాసులకు వరద ముంపు బాధితులకు మెట్ట ప్రాంతంలో ఇంటి స్థలం ఇస్తామని చెప్పిన ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలని, అలాగే భూమి లేని పేదలందరికి మిగిలి ఉన్న ప్రభుత్వ భూమిని సాగు చేసుకోవడానికి ఇవ్వాలని సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సారపాకలోని చంద్ర పుల్లారెడ్డినగర్ నందు జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సీనియర్ నాయకులు, కామ్రేడ్ ముత్యాల సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ .. చంద్ర పుల్లారెడ్డినగర్, సుందరయ్యనగర్ ఎంతో కష్టపడి పోరాడి ఇల్లు లేని పేదలందరికి ఇంటి స్థలాలు ఏర్పాటు చేసుకున్నారని, ఈ రోజుకు ఆ ప్రాంతాలు వరద ముంపుతో మొత్తం కొట్టుకుపోయి కట్టుబట్టలులేకుండా నిరాశ్రయులుగా మిగిలి పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీని నెలబెట్టుకోవాలని, వారికి ఇంటి స్థలాన్ని మెట్ట ప్రాంతంలో ఇవ్వాలని కోరారు. పేద అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని అవకాశంగా చేసుకుని కొంతమంది స్వార్ధపరులుఇల్లు




ఇప్పిస్తామని పట్టాలు ఇప్పిస్తామని సంవత్సరాలు తరబడి వారిని వారి వెంట తిప్పుకుంటూ న్యాయం చేయకుండా వదిలేస్తున్నారని, ఇలాంటిది మంచి పద్ధతి కాదని వారన్నారు. చంద్ర పుల్లారెడ్డి నగర్, సుందరయ్యనగర్ వరద ముంపుతో మునిగిపోయి లక్షల రూపాయల నష్టం జరిగి, నిరాశ్రయులుగా మిగిలిపోయిన రోజు పరామర్శించని స్వార్ధ పరులు ఈ రోజు ఆ నగర్‌లో పేర్లు చెప్పి రాజకీయంగా, ఆర్ధికంగా లబ్దిపొందడం కోసం ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. వీటికి తగిన సాక్ష్యాలు ఉన్నాయని, మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు నమ్మవద్దని కోరారు. కొందరు స్వార్ధపరులు ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేసి భూమి యజమానులను బెదిరించి సెటిల్మెంట్‌లు చేసుకుంటున్నారని, అలాంటి వారికి మా పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తెలియజేశారు. కావున ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా భూమి లేని పేదలందరికి మిగిలిపోయిన ప్రభుత్వ భూమి ఏదైతే ఉందో అది సాగు చేసుకోవడానికి ఇవ్వాలని, బతకడానికి భూమిని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) జిల్లా అధ్యక్షురాలు వీరమల్ల ఉమా, న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ నాయకులు వై.ఎస్.రెడ్డి, సబ్ డివిజన్ నాయకులు బర్ల రామకృష్ణ, బట్టు రవి, నరసింహారావు, రాయుడు, అలివేలు, శైలజ, బొడ్డుపల్లి సావిత్రి, పచ్చల సుభద్ర, కొమరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

-

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలు



నేలకొండపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:

పైనంపల్లి గ్రామం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలైనాయి. రోడ్డు పై అడ్డుగా వస్తున్న గేదెను తప్పించే క్రమంలో ఆటో ఒక్కసారిగా బోల్తా పడింది. ఇదే సమయంలో ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం (స్కూటీ) సైతం ఆటోను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సూర్యాపేట జిల్లా మునగాల మండలం తురకగూడెం గ్రామానికి చెందిన నలుగురు నాచేపల్లి లోని ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదంకు గురైనారు. ప్రమాదంలో గాయపడిన వారిని నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్‌కు స్థానికులు తరలించి వైద్య చికిత్సలు జరిపించారు. నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## వార్త క్యాలెండర్ ఆవిష్కరణ



తల్లాడ, జనవరి 12, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తల్లాడలో వార్త జాతీయ దిన పత్రిక క్యాలెండర్‌ను తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ వి. రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాల నుండి వార్త దిన పత్రిక ప్రజా సమస్యలను వెలికితీయడంలో అగ్రభాగాన ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, ఏఓ యండి. తాజుద్దీన్, ఎస్సై పి. సురేష్, పిఆర్ ఎఈ యం. అశోక్, గిర్దావర్ ఎం. భాస్కర్, వనిగండ్ల అశోక్, జర్నలిస్టులు యండి. బహదూర్, ఇస్నేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వార్త దినపత్రిక చేస్తున్న కృషి అభినందనీయం...



ప్రజా సమస్యలు వెలికితీయడంలో వార్త దినపత్రిక చేస్తున్న కృషి అభినందనీయం అని సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి అన్నారు. గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో ఈఓ వై. సువర్ణ ఉమ, ఎంపిటిసి దగ్గుల రఘుపతిరెడ్డితో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారి గుంటుపల్లి నరసింహారావు, తల్లాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, నాయకులు పొట్టేటి బ్రహ్మారెడ్డి, నూతనకల్ సెక్రటరి షేక్ ఎజాజ్, చల్లా నాగేశ్వరరావు, ఖాన్, షేక్ చాంద్ తదితరులు పాల్గొన్నారు.




# 16వ యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గత 16 సంవత్సరాలుగా మిత్రుడికి జ్ఞాపకార్థంగా బూర్గంపహాడ్ మండల యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి యూసఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ రాజ్‌కుమార్ పాల్గొని బ్యాటింగ్ చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. 16 సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన మిత్రునికి జ్ఞాపకార్థంగా ఇంత ఘనంగా నిర్వహించడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. యువత తమలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి వారి ప్రతిభను ప్రపంచం నలుమూలల చాటి చెప్పడానికి



దోహదపడతాయన్నారు. సంక్రాంతి సెలవుల్లో యువత చెడుదారులకు వెళ్ళకుండా ఇటువంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. ఇలాంటి క్రీడలకు మా పోలీసు శాఖ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ సర్పంచ్ సిరిపురపు స్వప్న మొదటి నగదు బహుమతి ప్రధాన సొసైటీ డైరెక్టర్ బొల్లు రవికుమార్, మాజీ జడ్పీటీసీ బట్టా విజయగాంధీ, మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరరావు, న్యూ సెంచరీ కరస్పాండెంట్ ఆశిక్, సీనియర్ క్రీడాకారులు సాధిక్, ఆర్గనైజింగ్ కమిటీ సలహాదారులు సోహెల్‌పాషా, గొనెల సర్వేశ్వరరావు, భజన సతీష్, గొనెల నాని, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు భజన ప్రసాద్, అబ్దుల్ సలీం, కన్నబోయిన సారధి, శనగ కిషోర్, అబ్దుల్ నయీం, బబ్బురాయుడు, సత్తిపండు, మంద ప్రసాద్, అనిల్‌చౌదని, నాగరాజు, కార్తీక్, వెంకట్, పాత్రికేయులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

**చర్ల, ప్రభాతవార్త :**



చర్ల మండలంలోని మారుమూల కొరటికట్‌పాడు గ్రామంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ డిస్ట్రిక్ట్ కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు ఆదేశాలతో గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 93 మంది గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వ్యాధిగ్రస్తులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ మెడికల్ ఆఫీసర్ డా.చంద్రప్రసాద్, ట్రెజరర్ జీ.రాజారెడ్డి, సెక్రటరి వై.భానుప్రకాష్, స్టేట్ ఈసీ కమిటీ మెంబర్ వై.సూర్యనారాయణ, బ్లడ్ బ్యాంకు ఇంచార్జ్ రవికుమార్, టెక్నీషియన్ పరమేష్, వరమేష్, ఫార్మాసిస్టు శ్రీలత, ప్రభుత్వ రెడ్‌క్రాస్ సిబ్బంది, మారుతీ నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ భవన నిర్మాణ స్థలాన్ని మర్చండి

**-ఉబ్బా వారి గుంపు ప్రజల వేడుకోలు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండల పరిధిలోని అంజిపాక గ్రామంలో పీఎంఏజీవై ప్రధానమంత్రి పథకం కింద గ్రామంలో నిర్మిస్తున్న అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణాన్ని వేరే స్థలంలో నిర్మించాలని ఆ గ్రామానికి చెందిన ఉబ్బా వారి గుంపు ప్రజలు అధికారులను వేడుకున్నారు. ఉబ్బావారిగుంపులో నిర్మాణం చేపట్టే అంగన్‌వాడీ కేంద్ర పక్కనే పాడుపడిన బావి ఉందని, ఆ బావిలో గతంలో ఒకరు మృతిచెందగా, ఆ స్థలానికి వెళ్ళుటకు గ్రామస్తులు, పిల్లలు భయపడుతున్నారని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను అక్కడకు పంపించడానికి ఇష్టపడడం లేదని, అంగన్‌వాడీ కేంద్రం నూతన భవన నిర్మాణాన్ని వేరే ప్రదేశంలో నిర్మించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై స్థానిక సర్పంచ్ కార్యదర్శికు కూడా విన్నవించుకున్నామని, అధికారులు జోక్యం చేసుకుని అందరికి అమోఘ్యమైన స్థలంలో అంగన్‌వాడీ నూతన భవననిర్మాణాన్ని నిర్మించాలని ఉబ్బావారిగుంపు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వృద్ధులకు నిత్యావసర వస్తువులు వితరణ

**సారపాక, ప్రభాతవార్త :**



మండల పరిధిలో గల సారపాకలోని ఒక హృదయం వృద్ధాశ్రమంలో కుటుంబ సమేతంగా వెళ్ళి ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు నెలకు సరిపోను సుమారు రూ.5వేల విలువ గల నిత్యావసర సరుకులను అందజేశారు. మొరంపల్లిబంజర గ్రామానికి చెందిన యర్రావుల వెంకట సత్యనారాయణ, చిన్న కుమారుడు యర్రావుల శివకృష్ణ సేవ కార్యక్రమంలో ఎప్పుడు ముందుంటూ తన తండ్రి జ్ఞాపకార్థం నిమిత్తం అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ కరోనా సమయంలో కూడా చాలా కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందజేశారు. శివ కృష్ణ మాట్లాడుతూ .. చిన్న తనంలో తండ్రి చనిపోవడం వలన చాలా ఇబ్బందులు పడ్డానని, తండ్రి లేని లోటు తనకు తెలుసు, కావున ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని, వృద్ధాశ్రమంలో కన్నా తల్లిదండ్రులను వదిలేయకూడదని ఆవేదన వ్యక్త పరిచారు. కుటుంబంతో కలిసి ఇలా సహాయం చేయడం సంతోషంగా ఉందని తెలియజేశారు.

## మహిళలు ముందుండాలి : సీపీయం

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**




భద్రా చలం పట్టణంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో నాల్గవ వార్డు సనిధిలోపి బండారు తులసి స్మారక ఏడవ సంక్రాంతి ముగ్గుల పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ముగ్గులు వేసి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. క్రాంతి విద్యాలయం కరస్పాండెంట్ సోమరౌతు సమతా శ్రీనివాస్, ప్రముఖ అడ్వకేట్ శుభశ్రీ, డా.సరోజిని ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. మహిళలు రాజకీయ, ఆర్థికం, సామాజిక అన్ని రంగాల్లో ముందుండాలని, మహిళల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా కే.లక్ష్మి, ఏ.విసిలారాణి, పిసునీతలు వ్యవహరించారు. మొదటి బహుమతి తేజస్వి, హేమ, మూడవ బహూమతి శ్వేత గెలుచుకున్నారు. అదేవిధంగా మరో 10 కన్సోలేషన్ బహుమతులు, పాల్గొన్నవారికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డి, సీపీయం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, డి.లక్ష్మి, జీ.జీవనజ్యోతి, ఎం.సుబ్బలక్ష్మితో పాటు బండారు సరస్వతి, చంద్రలేఖ, జీ.పద్మావతి, సి.హెచ్.విశాల, కే.స్వరూప, సీహెచ్ మంజుల, పీ.ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




## ఐటీసీ రోటరీ, రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా ఆధ్వర్యంలో ప్రజ్ఞ కార్యక్రమం

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో రోటరాక్ట్ క్లబ్ వారు ప్రజ్ఞ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. భద్రాచలం, బూర్గంపహాడ్ మండల పరిధిలో ఉన్న స్కూల్ విద్యార్థి, విద్యార్థినలకు విద్య, సాంకేతిక నైపుణ్యాలను గుర్తించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మంచి ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి 21 స్కూల్ నుండి 862 మంది హాజరయ్యారు. ముఖ్య అతిథిగా ఐటీసీ యూనిట్ హెడ్ సిద్ధార్థ మహంతి, రాజశేఖర్, భాస్కర్‌రావు, కునిశెట్టి రాంబాబు, చెంగల్‌రావు, డీపీఎం నాయుడు, ప్రఫుల్ల, యాగి చంద్రశేఖర్, కిషోర్‌కుమార్, నాగ మల్లేశ్వరరావు ఇతర రోటరియన్లు హాజరవ్వగా, ప్రత్యేక అతిథులుగా డీఆర్‌ఆర్ 3150 రోటరియన్ శైలేష్, జీఆర్ఆర్3 రోటరియన్ అశోక్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ సభ్యులు, 40 మంది రోటరాక్టర్ సభ్యులు పాల్గొని సేవలు పాల్గొన్నారు.




## సేవే లక్ష్యం.. సమాజహితమే వారి అభిమతం

**-చింతలచెర్వు వెంకటాద్రి సీవికే రావు మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు**

**-కిష్టారంపాడు గిరిజనులకు నిత్యవసర వస్తువులు, దుస్తుల పంపిణీ**

**-పాల్గొన్న పిసిసి మెంబర్ నల్లపు దుర్గాప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళీ**

**చర్ల ప్రభాతవార్త:**
మన్యం ప్రాంతంలోని ప్రజలకు సేవ చేయడం సామాజహితం కోసమే నిరంతరం కృషి చేయడంలో స్వాతంత్ర సమరయోధులు



తామరపత్ర గ్రహీత దివంగత చింతచెర్వు వెంకటాద్రి సీవికే రావులు ముందువరుసలో ఉంటారని, వారిని స్పూర్తిగా తీసుకొని వారి కుమారుడు సివి సతీష్(హైకోర్టు అడ్వకేట్) ఈ ప్రాంతానికి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పీసీసీ మెంబర్ నల్లపు దుర్గా ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళీ తడికెల లాలయ్యలు అన్నారు. ప్రతి ఏడాది సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వృద్ధులకు మారుమూల గ్రామాల ప్రజలకు నిత్యవసర వస్తువులు, దుప్పట్లు, దస్తులు పంపిణీ చేయడంతో అభినందనీయం అన్నారు. శుక్రవారం మండలంలోని మారుమూల గిరిజన గ్రామం కిష్టారం పాడులోని ముప్పై కుటుంబాలకు దుస్తులు, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెంకట్రాది సీవీకే రావులు ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేసారని అన్నారు. అడ్వకేట్ సతీష్ మాట్లాడుతూ.. మా పెద్దలు మాకు చిన్నతనం నుంచి సమాజంలో ఎలా ఉండాలి నిరుపేదలకు ఎంతో కొంత సాయం చేసే గుణాన్ని నేర్పారని, దాన్ని మీము ప్రేరణగా తీసుకొని తాము సంపాదించిన దానిలో కొంతభాగం సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని అన్నారు. చర్ల మండల అభివృద్ధి కోసం మాజీ రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచంద్రరావు నిధులు కోటి రూపాయలు వెచ్చించి ఇక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. ఈ ప్రాంత అభివృద్ధి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డి తాతారావు, ఉపసర్పంచ్ శిరిపురపు శివ, తాటి రామకృష్ణ, యాలం రమేష్, చీమకుర్తి సాయిచరణ్, కిషోర్, గంటా జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.


# కష్టకాలంలో అండగా ఉన్న వారికే కాంగ్రెస్ పార్టీ నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

-నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తి మహ్మద్‌ఖాన్-మైనార్టీ కోటలో మహమ్మద్‌ఖాన్‌కు నామినేటెడ్ పదవి ఇవ్వాలి





బూర్గంపహాడ్, ప్రభాతవార్త : పదేళ్ళు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్ని సామాజిక ప్రజలకు న్యాయం జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ 2018లో జరిగినటువంటి ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఐదు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయడంలో మహమ్మద్‌ఖాన్ కీలక బాధ్యతలు వహించారని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన ఎమ్మెల్యేలు టీఆర్ఎస్ పార్టీకి అమ్ముడు పోయారని, ఆ రోజు కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకునే వాళ్ళు కూడా లేనటువంటి పరిస్థితి నెలకొనడంతో ఎవరు అధికార పార్టీ టీఆర్ఎస్‌కు భయపడి బయటకు రాలేని పరిస్థితులు నెలకొన్నాయని, అటువంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ జెండా పట్టుకుని ధైర్యంగా నిలబడి కాంగ్రెస్ అధిష్ఠానం ఇచ్చిన ప్రతి ఆదేశాన్ని శిరస్సావహించి ప్రతి కార్యక్రమాలు నిర్వహిస్తూ, గల్లీ నుండి ఢిల్లీ వరకు కాంగ్రెస్ పార్టీ మీటింగ్‌లకు హాజరై అనంతరం జిల్లా ప్రజలను చైతన్యం చేశారని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో, గోదావరి ముంపుకు గురై ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో వారికి అండగా నిలబడి సహాయ సహకారాలు అందించడంలో భాగస్వాములయ్యారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉండి పదేళ్ళుగా టీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి అనేక ఇబ్బందులకు గురి చేసినా, భయభ్రాంతులకు గురిచేసిన అనేక కేసులు పెట్టినా కాంగ్రెస్ పార్టీని వీడకుండా అధికారమే లక్ష్యంగా 2023లో జరిగినట్టువంటి ఎన్నికల్లో జిల్లా ఐదు నియోజకవర్గాల్లో రేయి,పగళ్ళు తిరిగి ముస్లీం, మైనార్టీల ఓట్లు కాంగ్రెస్ పార్టీకే వేసేలా కష్టపడ్డారని అన్నారు. అధిష్ఠానం కష్టపడ్డ వారిని గుర్తించి మైనార్టీ కోటలో 2019 నుండి కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో వీడకుండా పార్టీ బలోపేతానికి కృషి చేసిన మహమ్మద్‌ఖాన్‌కు నామినేటెడ్ పదవి ఇవ్వాలని జిల్లా ముస్లీం మైనార్టీ సోదరులు కోరుతున్నారు.




## ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



ఎర్రుపాలెం,జనవరి 12, ప్రభాతవార్త : ఎర్రుపాలెం స్థానిక గ్రంథాలయ ఆవరణంలో కిండ్లీ రూరల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానందుని పటానికి పూలమాలలు అలంకరించి యువతకు మిఠాయిలు పంపిణీ చేశారు. స్వామి వివేకానందుని జన్మదినోత్సవాన్ని జాతీయ యువజన దినోత్సవంగా పేర్కొనటం గొప్ప విశేషమని సొసైటీ అధ్యక్షురాలు వి అనుష పేర్కొన్నారు. యువతి యువకులు సరైన మార్గంలో నడిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. నేటి యువత చిన్న కారణాలకే పెద్ద నిర్ణయాలు తీసుకొని వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. యువత చెడు అవాట్లకు లోను కాకుండా ఉన్నత శిఖరాల వైపు వెళ్ళేందుకు జ్ఞానాన్ని సంపాటించాలన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ సభ్యులు సత్యనారాయణ, కనకవెల్లి, నాగరాజు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంజేఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా కనుకు, ప్రధాన కార్యదర్శిగా గుణశేఖర్



కొత్తగూడెం, జనవరి 12 - ప్రభాతవార్త: మాదిగ జర్నలిజం ఫోరం (ఎంజేఎఫ్) జిల్లా అధ్యక్షుడిగా కనుకు వెంకటేశ్వర్లు (ఆంధ్రప్రభ) ఎన్నికయ్యారు. శుక్రవారం కొత్తగూడెంలోని సూర్యాప్యాలెస్‌లో జరిగిన జిల్లా ప్రథమ మహాసభలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేడి గుణశేఖర్ (ఆంధ్రజ్యోతి), కోశాధికారి వాసాల సంపత్ (సాక్షి)ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బొమ్మెర ముత్యం (వీ6 ఛానల్), దాట్ల రవీందర్ (సాక్షిటీవీ), కనుకు రమేష్, కొంద్రు శ్రీనివాస్ (మన), పులిగుజ్జు వసంత్, జాయింట్ సెక్రటరీలుగా మెలుగూరి సందీప్, అరికెల వేణు (ఆంధ్రప్రభ), కోడారి వెంకటేశ్వర్లు (నవ తెలంగాణ), తంబర్ల పుల్లారావు (ఐన్యూస్), తాండూరి శేఖర్, జంపన్న, కార్యవర్గ సభ్యులుగా అనుమలగుర్తి అబ్బురాం, ఇల్లెందుల దుర్గా (నమస్తే తెలంగాణ), రాజశేఖర్, బరిగెల భూపేష్, బదారి శేఖర్, సరికొండ ప్రసాద్‌లను ఎన్నుకున్నారు.

## వివాహితను వేదిస్తున్న యువకుడిపై కేసు

కొత్తగూడెం క్రైం, జనవరి 12 - ప్రభాతవార్త: సోషల్ మీడియాలో అసభ్యకరమైన మెసేజ్‌లతో వివాహితను వేదిస్తున్న ఓ యువకుడిపై కొత్తగూడెం వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. వన్‌టౌన్ సీఐ కరుణాకర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి... కొత్తగూడెం పట్టణానికి చెందిన ఓ వివాహితకు చెందిన ఇన్‌స్టాగ్రామ్ ఐడీకి ఓ యువకుడు రెండు వేరు వేరు ఇన్‌స్టాగ్రామ్ ఐడీల నుంచి రిక్వెస్ట్ పంపాడు. అంతేకాకుండా సదరు మహిళకు అసభ్యకరమైన మెసేజ్‌లతో పాటు, వాయిస్ మెసేజ్‌లు పంపాడు. దీంతో సదరు యువకుడు బాబూక్యాంప్‌కు చెందిన బండ మనోజ్‌కుమార్‌గా గుర్తించి వన్‌టౌనర్ పోలీసులను ఆశ్రయించి బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నింధితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ చేస్తున్నాం

పినపాక, జనవరి 12, ప్రభాతవార్త: ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ ఇప్పటి వరకు 95 శాతం పూర్తి చేశామని ఎంపిడిఓ చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన గ్రామసభల నిర్వహణలో భాగంగా ఎంపిఓ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ వీరభద్రప్రసాద్, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ ఆధ్వర్యంలో నాలుగు టీమ్‌లుగా ప్రజల నుంచి స్వీకరించిన ప్రజా పాలన దరఖాస్తులు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేస్తున్నామని తెలిపారు. దరఖాస్తులలో ఎటువంటి తప్పులు దొర్లకుండా పంచాయతీ సిబ్బందితో పాటు అదనపు సిబ్బందితో అధికారుల పర్యవేక్షణలో పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్లు కొండారెడ్డి, లలిత, సరస్వతి, ప్రయివేట్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు

పినపాక, జనవరి 12, ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా పారదర్శకంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతాయనిన కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు గొడిశాల రామనాథం అన్నారు. ఈ సందర్భంగా ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ గతంలో పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో పారదర్శకంగా వ్యవహరించకుండా కార్యకర్తలకు మాత్రమే అందేలా వ్యవహరించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవానికి న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలందరిది అన్నారు. కుటుంబ పాలనకు కాంగ్రెస్ పార్టీలో చోటు ఉండదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల్లో ప్రజల నుంచి తీసుకున్న దరఖాస్తులను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ అవగానే దరఖాస్తుదారుల ఇంటి వద్దనే ఆన్‌లైన్ స్టేట్ సైతం చూసుకోవచ్చని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటామన్నారు.

## ప్రమాదాల నివరణా చర్యలు అభినందనీయం

పినపాక, జనవరి 12, ప్రభాతవార్త: ప్రమాదాల నివారణ కోసం అధికారులు చేపడుతున్న పనులు అభినందనీయమని బిసి సంఘం నాయకులు ఎగ్గడి శ్రీరామ్ అన్నారు. ఇ.బయ్యారం క్రాస్ రోడ్డులో కొంతకాలంగా రోడ్డు ఇరువైపులా వ్యాపారస్తులు ఆక్రమించిన స్థలం కారణంగా వాహనదారులు, స్థానికులు ఇబ్బందులకు స్పదించిన అధికారులు చేపడుతున్న రోడ్డు విస్తరణ పనుల వలన వాహనదారులకు సులభతరం అవుతుందన్నారు. నాలుగు రోజుల నుంచి అంతా తానే స్వయంగా రంగంలోకి దిగిన మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు పలు శాఖల అధికారుల సమన్వయంతో ఎప్పటి నుంచో తీవ్ర సమస్యగా ఉన్న రోడ్డు విస్తరణ పనులను వేగంగా పూర్తి చేసి స్థానిక ప్రజల, ప్రయాణీకుల ప్రశంసలు పొందారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, సిబ్బందికి, రెవెన్యూ, పోలీసు, మండల పంచాయతీ అధికారులకు, ఇ.బయ్యారం వర్తక సంఘం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనులు చేసే అధికారులకు తాము ఎప్పుడు సహకరిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## ఘనంగా వివేకానంద జయంతి

పినపాక, జనవరి 12, ప్రభాతవార్త: స్వామి వివేకానంద జయంతి వేడుకలు వివేకానంద ఉచిత ట్రైనింగ్, కోచింగ్ సెంటర్ డైరెక్టర్ శ్రీరామ్ బృహస్పతి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, ఏపీజీవిబి మేనేజర్ లొట్టిపిట్టల కిరణ్ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా వారు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వివేకానంద జయంతిని యువజన దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. వివేకా నందుని బోధనలు యువతకు స్ఫూర్తిదాయమన్నారు. యువశక్తి అణుశక్తి కంటే బలమైనదని, యువత భాగస్వామ్యంలో దేశ అభివృద్ధికి బాటలు వేసేలా భారతీయ సంస్కృతి సంప్రదాయాలు విదేశాల్లో చాటి చెప్పిన మహానుభావుడని అన్నారు. నేటి యువత ఆయన సూక్తులను ఆదర్శంగా తీసుకుని ప్రపంచం గుర్తించేలా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు తోట గంగాధర్, ఉపాధ్యక్షుడు కట్టా శ్రీనివాసరావు, పోస్టల్ సిబ్బంది, పోస్టల్ సిబ్బంది శ్రీరామ్ శ్రీనివాసరావు, చారి, స్వాతి, పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఎంజేఎఫ్ లక్ష్యం



కొత్తగూడెం, జనవరి 12 - ప్రభాతవార్త: జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే మాదిగ జర్నలిస్టు ఫోరం (ఎంజేఎఫ్) లక్ష్యమని ఎంజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో జరిగిన మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా ప్రథమ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 ఏళ్లగా అలుపెరుగని పోరాటం చేస్తున్న ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణమాదిగ నేతృత్వంలో జరుగుతున్న ఉద్యమం తుది దశకు చేరుకుందన్నారు. వర్గీకరణ ఉద్యమంలో భాగంగా ఎంఆర్‌పీఎస్ అనుబంధ సంఘాలతో ఉద్యమిస్తున్న అధినేత జర్నలిస్టులను ఉద్యమంలో భాగం చేయాలనే లక్ష్యంతో ఎంజేఎఫ్‌ను ఏర్పాటు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యధికంగా ఉన్న మాదిగ జర్నలిస్టులను ఏకతాటిపైకి తెచ్చేలా వర్గీకరణ ఉద్యమాన్ని రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ గౌరవ సలహాదారు గుంజునూరి దేవేందర్, ఎంజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంగపొంగు సైదులు, అమరవరపు కోటేశ్వరరావు, చెరుకుపల్లి శ్రీనివాస్, కనుకు వెంకటేశ్వర్లు, మేడి గుణసురేష్, సంపత్‌లు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పీచైర్మన్‌కు సన్మానం



కొత్తగూడెం, జనవరి 12 - ప్రభాతవార్త: అందరి సమన్వయం, సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం కొత్తగూడెం క్లబ్‌లో జెడ్పీచైర్మన్‌గా పనిచేస్తూ ఇల్లెందు ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా నిర్వహించిన ఆత్మీయ అభినందన సభలో ఆయనను సన్మానించారు. జెడ్పీ చైర్మన్‌గా నాలుగు సంవత్సరాల నాలుగు నెలలు పనిచేసినట్లు చెప్పారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన తాను అంచెలంచెలుగా వివిధ పదవులు చేపట్టి శాసనసభ్యుడిగా ఎదిగానని చెప్పారు. నన్ను ఇంత వాడిని చేసిన ప్రజల రుణం తీర్చుకోలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రియాంక ఆల, జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, అధికారులు పాల్గొన్నారు.




# సెయింట్ జోసెఫ్ పాఠశాలలో సంక్రాంతి సంబురాలు



చండ్రుగొండ, జనవరి 12 - ప్రభాతవార్త: మండల కేంద్రంలోని చండ్రుగొండలో ఉన్న సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గులతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. విద్యార్థినుల ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆశ, సిస్టర్లు లూర్దు, బినీత, దివ్యలక్ష్మీ, ఉపాధ్యాయులు షాహీద్, ఆఫ్రిద్, భాస్కర్, రాణి, సుజాత పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో కొత్తగూడెం పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

చుంచుపల్లి, జనవరి 12 - ప్రభాతవార్త: ఈ నెల 10, 11 తేదీల్లో రామాంతపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనపర్చారు. ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను బాలికల జట్టు గెలుచుకుందని ప్రిన్సిపాల్ నాగముని నాయక్ తెలిపారు. టేబుల్ టెన్నిస్ సింగిల్, డబుల్స్‌లో మా అబుబాకర్ సిద్దిక్ మొదటి స్థానంలో నిలువగా, 200 మీటర్లలో విశ్వచరణ్ మూడవ స్థానం, బాలికల బ్యాడ్మింటన్‌లో మౌనిక మొదటి స్థానం, డబుల్స్‌లో మౌనిక, ప్రణయశ్రీలు రెండవ స్థానంలో నిలిచారు. చెస్‌లో వర్షిత, షార్ట్‌పుట్‌లో విజయలక్ష్మీ రెండవ స్థానం, 400 రిలేలో శ్రావణి, రత్న, నాగసౌజన్య, కీర్తిలు మూడవ స్థానంలో నిలిచారు. ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లో కూడా బాలికల జట్టు ఘన విజయం సాధించారు.

## పురుగుమందు తాగి వివాహిత మృతి

పాల్వంచ, జనవరి 12 - ప్రభాతవార్త: పురుగుమందు తాగి ఓ వివాహిత బలవన్మరణానికి పాల్పడింది. సంఘటన మండల పరిధిలోని కేశవాపురంలో చోటు చేసుకుంది. గ్రామీణ పోలీసుల కథనం ప్రకారం... కేశవాపురం గ్రామానికి చెందిన మాలోత్ అంజలి (20)కి ఇందిరాకాలనీకి చెందిన ప్రశాంత్‌తో రెండు సంవత్సరాల క్రితం వివాహమైంది. కొద్దికాలంగా అంజలి కడుపునొప్పితో బాధపడుతోంది. తన బాధను భర్తకు మొరపెట్టుకుంది. నాలుగు రోజుల క్రితం కేశవాపురంలోని తల్లిదండ్రుల ఇంటి వదనద పురుగుమందు తాగింది. కుటుంబ సభ్యులు హుటాహుటిన పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, అక్కడి నుంచి ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అంజలి గురువారం అర్ధరాత్రి మృతి చెందింది. మృతురాలికి ఏడాదిన్నర బాబు ఉన్నాడు. మృతురాలి తండ్రి మోహన్ ఫిర్యాదు మేరకు ఏఎస్సై సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అమ్మవారికి పంచామృతాభిషేకం

పాల్వంచ అర్బన్, జనవరి 12 - ప్రభాతవార్త:



మండలంలోని కేశవాపురం – జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారికి శుక్రవారం ఆలయ ఈవో రజనికుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పసుపు, కుంకుమ, హారతి సమర్పించారు. అనంతరం అమ్మవారి మూలవిరాట్‌కు పూజాలు , అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు మాలోత్ సువాలి, గందం వెంగళరావు, కిలారు నాగమల్లేశ్వరరావు, దేవస్థాన అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## నిషేదిత గంజాయి పట్టివేత

పాల్వంచ క్రైం, జనవరి 12 - ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒడిశా ప్రాంతం నుంచి హైదరాబాద్ బస్‌లో అక్రమంగా తరలిస్తున్న 5.3 కేజీల నిషేదిత గంజాయిని ఓ వ్యక్తి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు బస్టాండ్‌లో తనిఖీలు చేయగా గంజాయి దొరికింది. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి: కొత్వాల

పాల్వంచ, జనవరి 12 - ప్రభాతవార్త:



నేటి సమాజంలో యువత దుర్వ్యసనాలకు లోనుకాకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలో బొందిల హరి మెమోరియల్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. వారం రోజుల పాటు రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో భద్రాచలంకు చెందిన డిపో 7 జట్టు మొదటి బహుమతి అందుకుంది. షీల్డ్‌తో పాటు రూ.40 వేల నగదును, జగన్నాథపురంకు చెందిన ఫ్రెండ్స్ 7 జట్టు ద్వితీయ బహుమతితో పాటు షీల్డ్, రూ.20 వేలు నగదు అందుకుంది. ఈ సందర్భంగా కొత్వాల పాల్గొని వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, ఫరీద్, మణికంఠ, నాగసత్యం, సంతోష్, గణేష్, శ్రీకాంత్, మహేష్, చిన్నపండు, కుమ్మరికుంట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలు ఆడితే కఠిన చర్యలు

**- పాల్వంచ రూరల్ ఎస్సై శ్రీనివాస్**

పాల్వంచ క్రైం, జనవరి 12 - ప్రభాతవార్త: కోడిపందాలు ఆడటం చట్ట వ్యతిరేక చర్య అని, ఆడిన వారిపై ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పాల్వంచ రూరల్ ఎస్సై శ్రీనివాస్ హెచ్చరించారు. పాల్వంచ మండల పరిధిలోని పలు గ్రామ శివారులో కోడిపందాల కోసం బర్లు ఏర్పాటు చేసి పందాలు నిర్వహించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం అందుకున్న ఆయన తన సిబ్బందితో కలిసి దంతెలబోర గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని పెద్దలను, యువకులను సమావేశపర్చి వారితో మాట్లాడారు. కోడిపందాల కోసం ఎవరు బర్లు ఏర్పాటు చేయవద్దని, కేవలం సరదాల కోసం కేసుల్లో ఇరుక్కోవద్దని యువతకు సూచించారు. అదే విధంగా ఈ మధ్యకాలంలో పేకాట ఆడుతూ పట్టుబడుతున్న వారి సంఖ్య పెరిగిపోతుందని, పేకాట ఆడినా, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో కుటుంబ సభ్యుల సమక్షంలో సంక్రాంతి పండుగను జరుపుకోవాలని హితవుపలికారు.



## వాస్తవ కథనాల సమూహారం వార్త దినపత్రిక

**-క్యాలెండర్ ఆవిష్కరణలో ఎఫ్ఆర్వో రవికిరణ్**

ములకలపల్లి, జనవరి 12 ప్రభాతవార్త :



వాస్తవ కథనాల సమూహారం వార్త దినపత్రిక అని ములకలపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవికిరణ్ అన్నారు. శుక్రవారం వార్త దినపత్రిక 2024 సంవత్సర క్యాలెండర్‌ను ఆయనతో పాటు ఎస్సై రాజమౌళి వేర్వేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉన్న పత్రికలు ప్రజాసమస్యల పరిష్కారం కోసం వాస్తవరీతిలో కథనాలు, వార్తలు ప్రచురిస్తూ నేటి సమాజానికి ఆదర్శంగా ఉన్నాయన్నారు. వార్త దినపత్రికలో అక్షరసత్యమైన కథనాలు ఇస్తూ ప్రజలకు సమాజంలో జరిగే మంచిని చూపుతున్నాయన్నారు. భవిష్యత్‌లో కూడా ప్రజలకు ఉపయోగకరమైన వాస్తవాలను రాయాలని ఆకాంక్షించారు. ఫారెస్టు సిబ్బంది, వార్త రిపోర్టర్ రాము, ప్రజాజ్యోతి రిపోర్టర్ బషీర్‌లు పాల్గొన్నారు.



## కోర్టు ప్రాంగణంలో ముగ్గుల పోటీలు

కొత్తగూడెం లీగల్, జనవరి 12 - ప్రభాతవార్త:



గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా సాంస్కృతిక పోటీల్లో భాగంగా శుక్రవారం నాడు కోర్టు ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొత్తం 24 మంది మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్న ఈ పోటీలో యశోద, యసా మౌనికలకు ప్రథమ బహుమతి, మీనాకుమారికి ద్వితీయ బహుమతి, లీలావతికి తృతీయ బహుమతి లభించింది. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, జూనియర్ సివిల్ జడ్జి రామారావు, మహిళా ప్రతినిధి మనోరమ, ప్రమీల ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

## వివేకానందుడు అందరికీ ఆదర్శం

కొత్తగూడెం లీగల్, జనవరి 12 - ప్రభాతవార్త: వివేకానందుడు అందరికీ ఆదర్శం అని జిల్లా జడ్జి పాటిల్ వసంత్ అన్నారు. బార్ అసోసియేషన్, న్యాయవాద పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుక జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు. స్వామి వివేకానంద అందరికీ ఆదర్శనీయుడని, ప్రపంచ సభలలో వివేకానందుడి ప్రసంగాన్ని వివిధ దేశాల ప్రతినిధులు కొనియాడిన విధానాన్ని తెలిపారు. న్యాయవాద పరిషత్ ప్రెసిడెంట్ రాంప్రసాదరావు, బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, బార్ ఈసీ సభ్యులు రమేష్, రామారావు, సంతోష్, యుగంధర్, మనోరమ, న్యాయవాద పరిషత్ సభ్యులు రామచంద్రారెడ్డి, వేణు, వాసురావు, విటల్ తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎంపీవోల సంఘం ప్రతినిధులు

కొత్తగూడెం, జనవరి 12 - ప్రభాతవార్త: జిల్లాలోని మండల పంచాయతీ అధికారులు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి లక్కినేని లక్ష్మీ రమాకాంత్, డీఎల్‌పీవో రాజీవ్‌కుమార్ ఆధ్వర్యంలో కలిసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చాలు అందించారు. ప్రజాపాలన గ్రామసభల దిగ్విజయం, ధరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ సంపూర్ణంగా పూర్తి చేసుకున్న సందర్భాన్ని తెలియజేయడం జరిగింది. ఎంపీవోలు, కార్యదర్శులు ఇదే స్ఫూర్తితో, ఉత్సాహంతో పనిచేయాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో ఎంపీవోల సంఘం అధ్యక్షుడు మన్నె శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ జీఎల్‌జే గాంధీ, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, సునీల్ కుమార్, నారాయణ, భూక్యా శ్రీను, గాంధీ,ఖాన్, తులసీరాం, వలీ, లక్ష్మయ్య, రమణారావు, ఏవో పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్లు ఓటుహక్కుకు ధరఖాస్తు చేసుకోండి

చండ్రుగొండ, జనవరి 12 - ప్రభాతవార్త:



గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న ప్రతీ ఒక్కరూ ఓటుహక్కును ధరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ సాదియా సుల్తానా సూచించారు. శుక్రవారం ఆమె విలేఖరులతో మాట్లాడారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న వారు జనవరి 15 నుంచి ఫిబ్రవరి 6వ తేదీలోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

## ఘనంగా అయోధ్య రాముడి అక్షితలు పంపిణీ

చుంచుపల్లి, జనవరి 12 - ప్రభాతవార్త:



అయోధ్య నుంచి వచ్చిన రాముడి అక్షితలు శ్రీసీతారామచంద్ర దేవస్థానం నుంచి జీవీమాల్ మీదుగా బాబుక్యాంప్, పోస్టాఫీస్ సెంటర్ మెయిన్ రోడ్‌లో పంపిణీ చేశారు. బాబుక్యాంప్ సర్పంచ్ బాబురావు, సీపీఐ నాయకులు దుర్గరాశి వెంకన్న, ఆర్యవైశ్యులు వెచ్చ అశోక్, నాగేశ్వరరావు, చందా మహేష్, సకిలం సురేష్, వెంకటేశ్వరరావు, దాచేపల్లి హరి, వీరాంజనేయులు, దాచేపల్లి పిచ్చయ్య, అవినాష్ గుప్తా, తమ్మిశెట్టి రమేష్, ఆరీఫ్‌ఖాన్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం : ఎమ్మెల్యే జారె

ములకలపల్లి, జనవరి 12 ప్రభాతవార్త : క్రీడలతోనే మానసిక ఉల్లాసం, శారీరక ప్రశాంతత ఉంటుందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాజుపేటలో రాజుపేట రాక్స్ యూత్ ఏర్పాటు చేసిన తెలంగాణ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తొలుత ఆయన బ్యాటింగ్ చేసి క్రీడలను ప్రారంభించి యువతను మరింత ఉత్సాహ పరిచారు. మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి, ఎస్సై రాజమౌళి, సర్పంచ్ బీబినేని భద్రం, తెనగపాటి అంజి, గాదె తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఖాళీ పోస్టులను పేపర్ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 12 - ప్రభాతవార్త:



సింగరేణి మహిళా డిగ్రీ కాలేజీ హాస్టల్‌లో అకౌంటెంట్, కేర్ టేకర్ ఖాళీగా ఉన్న పోస్టులను పేపర్ నోటిఫికేషన్ ద్వారా క్వాలిఫికేషన్ బట్టి ఉద్యోగాలు భరీనత చేయాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ డిమాండ్ చేశారు. గత మూడు నెలలుగా సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ హాస్టల్‌లో ఒక కేర్ టేకర్‌ను ప్రిన్సిపాల్‌కి సంబంధం లేకుండా అక్కడ హాస్టల్ వార్డెన్ టేకర్‌ను ప్రిన్సిపాల్‌కి సంబంధం లేకుండా అక్కడ హాస్టల్ వార్డెన్, ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ నికోలస్ మేడం ఇద్దరు కుమ్మక్కై అర్హతలు లేని వారిని నోటిఫికేషన్‌ను లేకుండానే భర్తీ చేసుకున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పుడు కూడా కాలేజీ హాస్టల్‌లో అకౌంటెంట్ పోస్టును కూడా అకౌంటెంట్ రిజైన్ చేసిందని, ఆ పోస్టుని పబ్లిక్‌గా పేపర్ నోటిఫికేషన్ ద్వారా కాకుండా హాస్టల్ వార్డెన్ సొంత రిలేషన్‌ను ఉద్యోగంలోకి నేరుగా తీసుకోవడం మా విద్యార్థి సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఇలా అకౌంటెంట్ వార్డెన్ ఇద్దరు ఒకే కులం, సొంత రిలేషన్ వారు ఉండటం వల్ల అవినీతికి ఆస్కారం ఉందన్నారు. 9 సంవత్సరాలుగా పనిచేస్తున్న వార్డెన్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రస్థాయి యువజనోత్సవాల్లో ద్వితీయ బహుమతి

కొత్తగూడెం స్పోర్ట్స్, జనవరి 12 - ప్రభాతవార్త:



హైదరాబాద్ శిల్పారామం వేదికగా ఈ నెల 5వ తేదీన జరిగిన రాష్ట్ర స్థాయి యువజనోత్సవాల్లో జిల్లా నుంచి పోస్టర్ మేకింగ్ విభాగంలో జిల్లాకు చెందిన సుష్మిత ద్వితీయ బహుమతిని అందుకున్నారు. ఇందులో భాగంగా అదనపు కలెక్టర్ రాంబాబు తన ఛాంబర్‌లో అభినందించారు. సుష్మిత గీసిన చిత్రపటాన్ని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్‌కు బహుమతిగా అందించారు. జిల్లా యువజన, క్రీడల అధికారి పరంధామరెడ్డి పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

పాల్వంచ క్రైం, జనవరి 12 - ప్రభాతవార్త:



పాల్వంచ మండలం నాగారం గ్రామం సమీపంలో విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. నాగారంకు చెందిన పెద్దమ్మతల్లి గుడి డైరెక్టర్ కటారపు లక్ష్మీనారాయణ, పెద్దిరాజు, మరో ఇద్దరు ఉన్నారు.

## విద్యుదాఘాతానికి వరిగడ్డి దగ్ధం

చండ్రుగొండ, జనవరి 12 - ప్రభాతవార్త:



మండల కేంద్రమైన చండ్రుగొండలోని శ్రీనగర్ కాలనీలో సీసీ రోడ్డుపై వరిగడ్డి లోడుతో వస్తున్న ట్రాక్టర్ విద్యుదాఘాతానికి గురై అగ్నికి ఆహుతైంది. శుక్రవారం జరిగిన ఈ ప్రమాదం సంఘటన వివరాలిలా ఉన్నాయి... వెంకటాపురం గ్రామానికి చెందిన రైతు పోతురాజు ఆదినారాయణ చంద్రుగొండ నుంచి వరిగడ్డిని తన ట్రాక్టర్‌లో తీసుకెళ్తున్నాడు. ఈ క్రమంలో శ్రీనగర్‌కాలనీలో గడ్డి సర్వీస్‌వైర్‌కు తగలడంతో మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో వరిగడ్డి పూర్తిగా దగ్ధమైంది. రూ.15 వేల విలువ చేసే గడ్డితో పాటు ట్రాక్టర్ ట్రక్కును పాక్షికంగా నష్టం వాటిల్లింది. అక్కడి వారు మంటలు ఆర్పడంతో పెను ప్రమాదం తప్పింది.

## తిప్పనపల్లిలో ముగిసిన క్రీడా పోటీలు

చండ్రుగొండ, జనవరి 12 - ప్రభాతవార్త:



మండలంలోని తిప్పనపల్లి పంచాయతీలో జేకేజీ మెమోరియల్ రామిశెట్టి భద్రరావు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మూడు రోజుల పాటు క్రికెట్ పోటీలు నిర్వహించారు. పంచాయతీ స్థాయిలో ఈ పోటీలు జరిగాయి. క్రీడాకారులకు చంద్రుగొండ మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు, మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు రామిశెట్టి సైదయ్య చేతుల మీదుగా క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి రూ.5016ను మహ్మద్‌నగర్ టీం డేర్ డెవిల్స్ కెప్టెన్ పటాన్ నాగుల మీరాకు అందించారు. రెండో బహుమతి తిప్పనపల్లికి చెందిన కెప్టెన్ వంశీకి అందించారు. బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా, బౌలర్లకు కూడా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రామిశెట్టి భద్రరావు, రామిశెట్టి సుబ్బారావు, పాషా, సారంగి ప్రసాద్, సయ్యద్ సలీం అస్గర్, గాలిబ్, రంజాన్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

ములకలపల్లి, జనవరి 12 ప్రభాతవార్త : మండల పరిధిలోని తిమ్మంపేట రాజీవ్‌నగర్‌లో వాలీబాల్ టోర్నమెంట్‌ను సర్పంచ్ గౌరి లక్ష్మి, ఎంపీటీసీ నూపా సరోజిని, ఆదివాసీ రాష్ట్ర నాయకురాలు కోండ్రు సుధారాణితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ క్రీడలు మానసిక ప్రశాంతత కలిగించడంతో పాటు శారీరక దేహధారుడ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. యువత క్రీడల్లో రాణించి గ్రామీణ ప్రాంతాలకు మంచిపేరు తేవాలని కోరారు. వార్డుసభ్యులు సోయం వెంకటమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్, తుర్రం శ్రీనివాస్, తాండ్ర కృపాకర్, తుర్రం పంతులు, తుర్రం ముత్యాలు, కుర్సం లక్ష్మణ్, పాలకుర్తి సుమిత్, పాలకుర్తి రత్నభూషణం, వెంకటేష్, సురభి రాజేష్, దుగ్గి సంపత్‌కుమార్, కటికనేని ఆదిత్య, సోడె కేశవర్, ధర్మరాజు, సోయం నాగరాజు, మడకం కిరణ్, కోండ్రు వంశీ పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు అండగా ఉంటా

### - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**పాల్వంచ, జనవరి 12 – ప్రభాతవార్త:**
వృత్తినైపుణ్యాన్ని నమ్ముకొని సమాజాభివృద్ధికి దోహదపడుతున్న జర్నలిస్టులకు అండగా ఉంటామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో కూనంనేని అభినందన సభను నిర్వహించారు. ప్రెస్‌క్లబ్ అద్యక్షుడు వేముల కొండలరావు అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ.. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఆక్రిడేషన్ కార్డులు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన గెలుపులో జర్నలిస్టుల పాత్ర కూడా ఎంతో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీపీఐ కార్యదర్శి సాబీర్‌పాషా, పాల్వంచ ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే సుభాని, సంజీవ్‌కుమార్, చంద్ర నరసింహారావు, సీనియర్ జర్నలిస్టులు అబ్బురాం, జైనుల్లాబుద్దీన్, ఎస్‌ఏ రజాక్, వెంకటనారాయణ, తోట రామకృష్ణ, పోటు పుల్లారావు, బి.నాగేశ్వరరావు, తోట శ్రీనివాస్, ఉప్పల్ గాడేపల్లి వీరభద్రం, పాషా, నజీర్, సందీప్, కాల్వ రాజా, పలువురు సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

# లక్ష్మీనగరంలో కూడార్రై ఉత్సవాలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని లక్ష్మీ నగరం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదాసాంజ నేయ స్వామి వారి దేవా లయం లో ధను ర్మాసాన్ని పురస్క రించుకుని ఆలయ అర్చకుడు ఆరుట్ల రాజగోపా లాచార్యులు ఆధ్వర్యం లో శ్రీగోదారంగనాధుడి ఆండాళ్ అమ్మవారి (గోదాదేవి) 27వ రోజు శుక్రవారం కూడార్రై ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. గోదాదేవి వ్రతం ఆచరిస్తున్న మహిళలు అమ్మవారికి పాశురాలను పటిస్తూ ఆండాళ్ తిరువనే శరణం అంటూ మంగళ హారుతులు సమర్పించారు. 108 గిన్నెలతో పాయసాన్ని ప్రసాదంగా గోదాదేవికి సమర్పించారు. 130 జంటలు ఈ కూడార్రై ఉత్సవాల్లో పాల్గొని గోవిందనామాలను, హనుమాన్ చాలీసాలను పటించారు. 108 గిన్నెలతో పాటు ఉన్న అక్షయ పాత్రను స్థానిక స్థలదాత గుడ్ల త్రివేణి 2116లకు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు శిరపు వీరరాఘవరెడ్డి, భావన, శ్యామల, సరోజ, అనురాధ, బేబిఅనూష, మల్లికాంబ, అనసూర, రమణంబ, తులసీ, కమల, ఆలయ కమిటీ సభ్యులు టీటీడీ హెచ్‌డీపీపీ ధర్మాచార్య పిలకా నాగేందర్‌రెడ్డి, బాబురావు, శిరపు అప్పలరెడ్డి, అంజిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో స్వామి వివేకానంద జయంతి

**కొత్తగూడెం స్పోర్ట్స్, జనవరి 12 – ప్రభాతవార్త:**



స్వామి వివేకానంద జ యంతి, జాతీయ యువ జన దినోత్స వం సందర్భ ంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా యువజన, క్రీడల అధికారి పరంధామరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన జీవన విధానం, ఆదర్శం, దేశానికి చేసిన సేవలను గురించి వివరించారు. జిల్లా అభివృద్ధిలో యువత పాత్ర గురించి వివరించారు. జిల్లా, రాష్ట్రస్థాయి యువజనోత్స వాల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమోంటోస్, సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం, డీపీఆర్వో శీలం శ్రీనివాస్, డీఐవో సులోచన రాణి, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేబోయిన ఇంటికి వచ్చిన తుమ్మల

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**
ఖమ్మం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ వడ్డేబోయిన నర్సింహారావు ఇంటికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విచ్చేసారు. మంత్రికి వడ్డేబోయిన నాగేశ్వ రరావు, అతని సోదరులు సాదరంగా స్వాగతం పలికారు. మంత్రికి స్వాగ తం పలికిన వారిలో శ్రీను, శంకర్, మానుకొండ రాదాకిషోర్, దాసరి పూర్ణ, అనిశెట్టి గిరి, బండారు శ్రీను, రాకొండే కృష్ణ ఉన్నారు.



# మణుగూరులో పారెస్టు అధికారుల తనిఖీలు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి12ః**
మణుగూరు పట్టణంలోని పలు ఫ్యాన్సీ షాపుల్లో ఫారెస్టు అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. మణుగూరు ఫారెస్ట్ రేంజ్ అధికారి ద్వాలియా ఆధ్వర్యంలో ఫారెస్టు సిబ్బంది షాపుల్లో చైనా దారాలపై తనిఖీలు నిర్వహించి గాలిపటాలు ఎగరేసేవారు మాంజా దారం వాడవద్దనిచ మాంజా దారాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంజా దారం పక్షుల కాళ్లకు, రెక్కలకు తట్టుకుని ఇబ్బందులు పడుతున్నాయని, పక్షుల ప్రాణాలు కూడా పోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి

### -అత్యధిక మెజార్టీతో గెలిచి సోనియమ్మకు బహుమతిగా ఇస్తా -డా.శంకర్‌నాయక్



**భద్రాచలం, ప్రభాతవార్త :**
రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరుపున మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పోటీ చేసే అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డా.శంకర్‌నాయక్ కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. శుక్రవారం స్థానిక హరిత హోటల్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డా.శంకర్ నాయక్ మాట్లాడుతూ .. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో మహబూ బాబాద్, డోర్నకల్ అసెంబ్లీ నియోజక వర్గాల్లో బంజారా తెగకు చెందిన అభ్యర్థు లకు అవకాశం కల్పించారు. అదేవిధంగా భద్రాచలం, పినపాక, ఇల్లందు నియోజ కవర్గాల్లో ఆదివాసీ తెగ అభ్యర్థులకు అవకాశం కల్పించారు. గత 4 దఫాలుగా మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాలకు చెందిన బంజారా అభ్యర్థులకే అవకాశం కల్పిస్తున్నారని, ఈ పర్యాయం ఈ మూడు నియోజకవర్గాలకు చెందిన బంజారా తెగకు చెందిన అర్హుడిని అయిన నాకు అభ్యర్థిగా అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. నాటి తెలంగాణ ఉద్యమం మొదలుకొని, సింగరేణి కార్మిక సంఘాల హక్కుల సాధనలో చురుకైన ఉద్యమపాత్ర పోషిస్తూ పార్టీ పటిష్టతకు పనిచేస్తున్నా నని, ఇటీవల జరిగిన అసెంబ్లీ నియోజక వర్గాల గెలుపులో తన వంతు పాత్ర పోషించానని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంపై పూర్తి అవగాహన కలిగి ఉన్నానని, తనకు అవకాశం కల్పిస్తే అభివృద్ధి కొరకు కృషి చేస్తానని కోరారు.

# కార్యకర్తలు కట్టు బానిసలు కాదు

### కాంగ్రెస్‌పై కృత్రిమ వ్యతిరేకత అనర్థం

### మన అపజయానికి మనమే పునాదులు వేసుకున్నాం

### బిఆర్ఎస్ సమీక్షలో జుజ్జూరి.రాంబాబు



**అశ్వారావుపేట–ప్రభాతవార్త**
ఏ పార్టీలోనైనా కార్యకర్తలు కట్టుబానిసలు కాదని, గడచిన ఎన్నికల్లో మన అపజయానికి మనమే పునాదులు తవ్వుకున్నామని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జుజ్జూరి.రాంబాబు ధ్వజమెత్తారు. శుక్రవారం నాడు రాజకీయ ప్రముఖులు డికెఎం మహీపాల్ వ్యవసాయ క్షేత్రంలో, మాజీ ఎంఎల్ఎ మెచ్చా.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన పార్లమెంట్ ఎన్నికల సమన్వయ సమావేశంలో రాంబాబు కడిగిపారేశారు. అధికారం చేతుల్లో ఉన్నప్పుడు సగటు కార్యకర్త మాటెవ్వరూ కనీసం పట్టించుకోలేదని, ఏనాడైనా మాకీ బాధ ఉన్నదని చెబితే అరణ్యరోదనయిందని, ఒక్క సమావేశం పెట్టమన్నా పురుగుల్లా చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు "గృహలక్ష్మి" పథకమని పెట్టి, గ్రామీణ ప్రజల్లో కోటి ఆశలు రేపి, వారికి ద్రోహం చేశామన్నారు. ప్రతీ కుటుంబానికీ ఇళ్ళు కట్టించేస్తామని బీరాలు పలికి, చివరికి 50 ఏళ్ళక్రితం నాటి రికార్డులు కావాలని కడుపుమీద కొట్టిన అంశమే మన పార్టీకి నిలువునా నిప్పుపెట్టిందని నొసలు చిట్లించారు. ఒక్క తిరుమలకుంట గ్రామంలోనే 200కి పైగా గృహలక్ష్మి కోసం దరఖాస్తులు చేశారని, చివరికి గిరిజన చట్టాలను అడ్డుపెట్టి మొండిచేయి చూపించడంతో ఆ గ్రామంలో కాంగ్రెస్‌కి తిరుగులేని మెజారిటీ వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇలా ఒకటికాదు ప్రతీ దాంట్లోనూ నాయకులు క్షేత్రస్థాయిని నిర్లక్ష్యం చేశారని, ఈరోజు పార్లమెంట్ ఎన్నికలు ఉన్నాయి కదా అని, అత్యవసరంగా ఆనాడు విస్మరించిన కార్యకర్తలను ప్రత్యేకంగా ప్రేమ ఉన్నట్లు పిలిచి, కాంగ్రెస్ పథకాలపై పోరాటం మొదలెట్టాలని రెచ్చగొట్టడం సమంజసం కాదన్నారు. ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల అమలులో విఫలమైతే అది ప్రజలనుంచే వ్యతిరేకత వచ్చేదాకా ఆగాలి తప్ప, అంతే గానీ ఇప్పుడే వెళ్ళి కాంగ్రెస్‌ని కించపరచాలని ప్రయత్నిస్తే., ప్రజలు సహకరించరన్నారు. పైగా మీ ప్రభుత్వంలో మీరు కనీసం రుణమాఫీ చేశారా ? రేషన్ కార్డులిచ్చారా ? అంటూ తిరిగి మనల్నే నిలబెడితే ఏమొహం పెట్టుకుని సమాధానం చెబుతామన్నారు. ఎన్నికల్లో ఓడిపోయాక కనీసం ఏఒక్కరైనా సగటు కార్యకర్తని ఓదార్చారా ? ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి, తిరగబడండి.,ఏదైనా పోలీస్ కేసులైతే జిల్లా స్థాయిలో లీగల్ టీంలున్నాయని చెప్పడం ఎంతవరకూ ధర్మమో చూసుకోవాలని, అసలామాటకొస్తే హైద్రాబాద్ లెవెల్లో సమీక్ష జరపడం కూడా వింతగా ఉన్నదని, మొన్నటి ఎన్నికల్లో మనమే గెలిచి ఉంటే, రాష్ట్రస్థాయి పాలకులు ఈ సమీక్షపెట్టేవాళ్ళా ? మనకు ఆమాత్రం గౌరవం ఉండేదా అంటూ ఎద్దేవా చేశారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్ మాట్లాడుతూ, ప్రజల్లో విరక్తికలిగేదాకా మనం కృత్రిమ ప్రయత్నాలు చేస్తే అవి బెడిసికొడతాయని హితవు పలికారు. ఈ సమన్వయ సమావేశంలో పార్టీ ప్రముఖులు బొల్లుకొండ చెన్నారావు, ఉపాధ్యాయుల.సూర్యప్రకాష్, కోటగిరి శీతారామస్వామి, కాసాని చంద్రమోహన్, రవి, ఎంపిపి శ్రీరామమూర్తి, సీమకుర్తి.వెంకటేశ్వరరావు, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా బడ్జెట్ రూపకల్పన చేయాలి

**మున్సిపల్ అధికారులకు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాలు**



**ఖమ్మం,జనవరి 12, ప్రభాతవార్త :** ప్రణాళికబద్ధంగా జిల్లాలోని 4మున్సి పాలిటీల బడ్జెట్ రూపకల్పన చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాల్టీలకు సంబంధించి బడ్జెట్ రూపకల్పనపై మున్సిపల్ కమిషనర్‌తో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వేతనాలు, కరెంట్ చార్జీలు, సీసీ చార్జీలు, రుణాల చెల్లింపులకు ప్రాధాన్యం కల్పించాలని అన్నారు. మున్సిపాలిటీలో విలీన గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీలో డంపింగ్ యార్డు నిర్మాణం చేయాలన్నారు. మున్సిపాలిటీలు ప్రభుత్వం అందించే గ్రాంట్‌తో పాటు తమ రెవిన్యూ పెంపొందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపాలిటీలో ప్రాపర్టీ టాక్స్ 100శాతం వసూలుకు ప్రత్యేక కార్యాచరణ చేయాలన్నారు. నీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని, త్రాగునీటి సంబంధ పనులు ఉంటే, వెంటనే పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎల్ఆర్ఎస్ మీద దృష్టి పెట్టాలన్నారు. పురోగతిలో ఉన్న పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్, సత్తుపల్లి , మధిర, వైరా మున్సిపల్ కమిషనర్లు సుజాత, రమాదేవి, కరుణాకర్‌రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఇఇ కృష్ణలాల్, జేఏవోలు శివలింగం, ప్రసాద్, అధికారులు తితరులు పాల్గొన్నారు.







## ఉపాధి కూలీల బ్యాంక్ అకౌంట్‌ను ఆధార్‌కు సక్రమంగా అనుసంధానం చేయాలి

**-అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న వ్యవసాయ కార్మికులకు ఆధార్ కార్డును బ్యాంక్ అకౌంట్‌కు అనుసంధానం చేయడంలో జాప్యం చేయకుండా సక్రమంగా చేయాలని, అవకతవకలు జరగకుండా చూడాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గోకినే పల్లి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మంలో రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఆర్.శివలింగం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు గోకినేపల్లి వెంకటేశ్వరరావు ముఖ్య వక్తగా హాజరై ప్రసంగిస్తూ, వ్యవసాయ కార్మికులకు రోజుకు రూ.600 వేతన ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అదేవిధంగా కనీస వేతనాలు చట్టం ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రమాదాలలో గాయపడిన కూలీలకు బీమా సౌకర్యం కల్పించాలని, ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులను వ్యవసాయ రంగానికి అనుసంధానిన్నించటం విరమింపుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు కంకణాల అర్జున్ రావు, రెంటాల యాదగిరి, సోమనపల్లి వెంకటేశ్వర్లు, కూరాకుల నరసయ్య తదితరులు పాల్గొన్నారు. ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శిగా తిమ్మిడి హనుమంతరావు ఎన్నిక అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శిగా హనుమంతరావును సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతకుముందు జిల్లా కార్యదర్శిగా కొనసాగిన బందెల వెంకయ్యను రిలీజ్ చేశారు.



## సర్వజ్ఞనలో అట్టహాసంగా సంక్రాంతి సంబురాలు

**ఖమ్మం విద్యావిభాగం,జనవరి 12, ప్రభాతవార్త :** వీడీయోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో సంక్రాంతి సంబురాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మిక్కిలినేని మంజుల, పాఠశాల చైర్మన్ రాజావాసిరెడ్డి, నాగేంద్రకుమార్, డైరెక్టర్ కె నీలిమలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినీ విద్యార్థులు సంక్రాంతి ముగ్గులు వేసి, గొబ్బెమ్మలను పెట్టి గంగిరెద్దులను ఆడించి, భోగి మంటలు వేసి, హరిదాసు సంకీర్తనలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగేంద్రకుమార్ మాట్లాడుతూ....సంక్రాంతి పండుగ అంటే తెలుగు వారికి అతిపెద్ద పండుగ అని దేశంలో వివిధ ప్రాంతాలలో వివిధ పేర్లతో ఈ పండుగను జరుపుకుంటారని వివరించారు. సంక్రాంతి పండుగ ప్రతి ఇంట వెలుగులు ఉండాలని భోగభాగ్యాలతో, సిరి సంపదలతో ప్రతి ఒక్కరి జీవితాలు సుఖమయం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కె నీలిమ, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కూలిన గ్రంధాలయ స్థలాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ సత్యప్రసాద్



**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :** ఖమ్మం పట్టణంలోని గల గ్రంధాలయం శుక్రవారం అకస్మికంగా కూలడంతో సంఘటన స్థలాన్ని అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. జరిగిన సంఘటన యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం సెలవు దినం కావడంతో పెనుప్రమాదం తప్పిందని అన్నారు. ఆయన వెంట నగర మేయర్ పూనుకొల్లు నీరజ, స్థానిక కార్పొరేటర్ పాలెపు విజయ పరిశీలించారు.

# రైతులకు ఆర్థిక చేయూతకు తోడ్పాటునందించాలి



**జడ్పీ సర్వసభ్య సమావేశంలో చైర్మన్ లింగాల కమల్‌రాజు**



**ఖమ్మం, జనవరి 12, ప్రభాతవార్త :** రైతులకు ఆర్థిక చేయూతనందించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు శుక్రవారం పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ఏజెండా అంశాలుగా సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... వర్షాభావ పరిస్థితుల వల్ల ఆశించిన మేర పంట దిగుమతులు రానందున, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ యాసంగి కాలానికి 2023-24కు సంబంధించి 1,66,319 ఎకరాల విస్తీర్ణంలో వివిధ పంటలు వేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందని, తదనుగుణంగా ఇప్పటి వరకు 10,698 వరి, 24,506 మొక్కజొన్న, 1055పెసర మొత్తంగా 37వేల 149ఎకరాలలో పంట సాగు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో రైతులకు అవసరమైన 39, వేల 411మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించిన జిల్లాలో గౌతమి జిల్లా సమాఖ్య 20మండల సమాఖ్యలు, 1,018 గ్రామ సమాఖ్యలు, 25,049 స్వయం సహాయక సంఘాలు, 2,61,361 స్వయం సహాయక సంఘ సభ్యులు ఉన్నారు. బ్యాంకు లింకేజీ క్రింద 16,642 గ్రూపులకు గాను రూ. 931,68కోట్ల లక్ష్యానికి గాను రూ. 723,01కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 1,91,103వివిధ రకాల పింఛన్ల క్రింద రూ.4435,82లక్షలు ఆసరా పింఛన్లు చెల్లించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వైరా శాసన సభ్యులు మాలోతు రాందాసునాయక్ మాట్లాడుతూ... అధికారులు రైతుల అవసరాలను గుర్తించి వారికి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఆసరా పింఛన్లకు సంబంధించి భర్త పింఛను పొందుతూ మరణిస్తే అతని భార్యకు పింఛను అందించడంలో త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయిదయానంద్ మాట్లాడుతూ... రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వివి అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి విజయనిర్మల, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా॥ బి మాలతి, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ, మైన్స్ శాఖ ఎడి సంజయ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు,తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



మామిళ్లగూడెం రామాలయం సెంటర్‌లో మామిళ్లగూడెం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సుహాన్ జువెలరీస్ వైరా రోడ్డు ఖమ్మం వారి సౌజన్యంతో రంగవల్లుల పోటీలు ఘనంగా నిర్వహించారు. మామిళ్లగూడెం బ్రాండ్ పురం ప్రాంతాలలోని వనితామణులు ఎంతో ఉత్సాహంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ముఖ్యఅతిధిగా జిల్లా గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ విచ్చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం ముగ్గులు వేసి వనితతలకు అందరికీ పార్టిసిపేషన్ గిఫ్ట్ ఇచ్చి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతితో కాకుండా ప్రత్యేక బహుమతులుగా 10 బహుమతులను అందజేసి వనితలను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మెడికల్ కమిటీ చైర్మన్ కడవెండి శ్రీనివాస్, జిల్లా వాసవి క్లబ్ క్యాబినెట్ సెక్రటరీ గోళ్ల రాధాకృష్ణమూర్తి, మాశెట్టి వరప్రసాద్, డివిజన్ కార్పొరేటర్లు దుద్దుకూరి ఉష వెంకటేశ్వరరావు, శరత్, మంకాల మల్లేశ్వర్, కూర శ్రీనివాస్, ఊటూరరి లక్ష్మీ నరసింహారావు, పుల్లారావు, కుమ్మరి కుంట శ్రీనివాసరావు, తేలుకుంట్ల ధనంజయరావు, క్లబ్బుల కార్యవర్గాలు దాచేపల్లి రామకృష్ణారావు, గోళ్ల నాగమణి, మోటమర్రి రజిని, వేముల శ్రీనివాసరావు, కూడా బేబీ రాణి, దాచేపల్లి సునీత, తుమ్మలపల్లి రవీందర్, ఊటూరు పద్మ, బుద్ధ శ్రీదేవి, ఊట్కూర్ రవికాంత్, ప్రవారంగారావు, గుండా కోటేశ్వరరావు తదితర క్లబ్ సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# యువత వివేకానందుని భోధనలు ఆదర్శంగా తీసుకోవాలి

**-మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజి**

**ప్రిన్సిపాల్ డాక్టర్ బి. శ్రీనివాస్**



*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి12:* యువత వివేకానందుని భోదనలు ఆదర్శంగా తీసుకోవాలని మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ బి. శ్రీనివాస్ అన్నారు. ఆయన శుక్రవారం జాతీయ యువ దినోత్సవంలో భాగంగా మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజి నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో పాల్గొని మాట్లాడారు. నేటి యువతకు వివేకానందుని భోదనలు అవసరం అన్నారు. ప్రధానంగా యువత దేశ అభివృద్ధికి కట్టుబడి ఉండాలన్నారు. తొలుత రంగోలి, వకృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణ చందర్‌రావు, మీరా హుస్సేన్, ప్రముఖ డాక్టర్ గాజుల కోటేశ్వరరావు, గాజుల రమేష్ కుమార్, డి. నర్సింహారావు, అధ్యాపకులు, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య శ్రీ సీతారామచంద్రస్వామి అక్షింతలు

*అశ్వాపురం,జనవరి12,ప్రభాతవార్త.*



శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అయోధ్య నుండి వచ్చిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి అక్షింతలను శుక్రవారం వెంకటాపురం పంచాయతీలో ఇంటింటికి అందజేశారు. ఈ అక్షింతలను తమ ఇంటిలోని పూజామందిరంలో వుంచుకొని 22న సోమవారం రోజు అయోధ్యలో మధ్యాహ్నం 12.30గంటలకు నిర్వహించే శ్రీ బలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ అనంతరం శిరస్సు పై వుంచుకొని స్వామివారి ఆశీస్సులు పొందాలని, అదేరోజు సాయంత్రం ఇంటిముందు ఐదు దీపాలను వెలిగించి స్వామివారి కృపా కటాక్షములు పొందాలని ట్రస్టు సభ్యులు సూచించారు. వెంకటాపురం సర్పంచ్ మడకం సాధు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ సభ్యులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎస్సై సురేష్

*అశ్వాపురం,జనవరి12,ప్రభాతవార్త.*



మండల పరిధిలోని తురుముల గూడెం పంచాయతీ శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ఫ్లడ్ లైట్ల వెలుతురులో నిర్వహిస్తున్న గుగులోత్ జయరాం స్మారక వాలీబాల్ మండలస్థాయి పోటీలను శుక్రవారం సాయంత్రం ఎస్సై సురేష్ ప్రారంభించారు. మూడు రోజులపాటు జరిగే పోటీలలో 30టీమ్‌లు పాల్గొంటున్నాయని మండల క్రీడాకారులు మాత్రమే పాల్గొనాలని క్రీడాకారులకు భోజనవసతి ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ ఇస్లావత్ కమల నిర్వాహకులు బానోత్ వీరన్న అనిల్‌కుమార్ క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం వితరణ

*కరకగూడెం,ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో జాడి ముత్తమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది. గురువారం మృతురాలి కుటుంబానికి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్‌హుస్సేన్ 50 కిలోల బియ్యాన్ని తమ వంతు సహాయంగా అందజేశారు.



## ఎంజెఎఫ్ మణుగూరు డివిజన్ అధ్యక్షుడిగా కొడారి

*అశ్వాపురం,జనవరి12,ప్రభాతవార్త.*





మాదిగ జర్నలిస్టుల ఫోరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు డివిజన్ అధ్యక్షు డిగా మండలానికి చెందిన నవతెలంగాణ విలేకరి కొడారి వెంకటేశ్వర్లును ప్రధాన కార్యదర్శిగా పొడుతూరి ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం కొత్తగూడెంలోని హోటల్ సూర్య ప్యాలెస్‌లో రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ జాతీయ సలహాదారు గుజ్జులూరి దేవేంద్ర ఖమ్మం జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కనుకు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన మాదిగ జర్నలిస్టుల ఫోరం ప్రథమ మహాసభలో ఎన్నుకున్న నూతనకమిటీలో ఉపాధ్యక్షులుగా కనుకు రమేష్ గద్దల ఏడుకొండలు సహాయ కార్యదర్శులుగా ముల్కలపల్లి గోపీనాథ్ బచ్చలకూర వెంకట్ గారపాటి సుధాకర్ ఇల్లెందుల సురేష్ కోశాధికారిగా మచ్చా సురేష్ ప్రచార కార్యదర్శిగా గొల్లపల్లి నరేష్ కార్యవర్గసభ్యులుగా మేడి మోహన్‌రావు మచ్చా పృధ్వి దానూరి శ్రీనివాస్ అవులూరి వంశీ సత్రపల్లి సారయ్య లంజపల్లి ముత్యాలరావు శంకర్ తోకల సాయికుమార్ రావులపల్లి నర్సింహారావు వున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కొడారి మాట్లాడుతూ సంఘం బలోపేతానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

## వర్గీకరణ బిల్లుకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలి

**- మాహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కో-కన్వీనర్**

**వంగూరి ఆనందరరావు మాదిగ**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 12 :*



ఎస్సీ వర్గీకరణ బిల్లుకు పార్లమెంట్ లో చట్టబద్ధత కల్పిం చాలని మాహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కో-కన్వీనర్ వంగూరి ఆనందర రావు మాదిగ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండల కేంద్రంలోని స్థానిక మహాజన సోషలిస్టు పార్టీ కార్యాలయంలో జరిగిన ఎంఎస్‌పీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల నిర్మాణ కమిటీ సదస్సులో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లను ఎస్సీ వర్గీకరణ జరిగిన తర్వాతనే నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లను షెడ్యూల్ కులాల వర్గీకరణ జరిగిన తర్వాతనే నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు అనంతరం ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు డి. రమణయ్య, లత, బోయిళ్ల వెంకటేశ్వర్లు, ఈసంపల్లి కృష్ణ, కొమ్ము హుస్సేన్, అర్రె కనకయ్య, బోయ జగన్నాథం, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుర్చీలు వితరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి12:*



మణుగూరు మండల రెడ్డి సంక్షే సమాఖ్య కార్యాలయానికి శుక్రవారం కీర్తిశేషులు వ్యామల రత్నారెడ్డి జ్ఞాపకార్థం అతని కుమారుడు శ్యామల అశోక్‌రెడ్డి 30 కుర్చీలు వితరణంగా అందజేశారు. ఈ సందర్భంగా మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు నాసిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసిన ఆఫీసుకు పర్నిచర్ ఏర్పాటులో భాగంగా శ్యామల అశోక్‌రెడ్డి తన తండ్రి జ్ఞాపకార్థం కుర్చీలు అందజేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ రెడ్డి బంధువులందరూ రెడ్డి భవనం నిర్మాణంకు విరాళాలు అందజేసి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంక్షే సమాఖ్య సభ్యులు ఆలేటి అశోక్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి, ఎస్వీరెడ్డి, నర్సిరెడ్డి, బద్దం శ్రీనివాసరెడ్డి, ఎస్ గణేష్‌రెడ్డి, గుర్ర వెంకటరెడ్డి, సురేందర్‌రెడ్డి, ఆదిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మాధవరెడ్డి, కోటిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజాభవన్ ప్రారంభోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి12 :*

నేడు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఉదయం 9:30గంటలకు మణుగూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం(ప్రజాభవన్) ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే పాయం క్యాంపు ఆఫీసు నుండి ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## న్యాయవాదుల వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ

*కొత్తగూడెం లీగల్, జనవరి 12 - ప్రభాతవార్త:*

ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా కమిటీ ముద్రించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా జడ్జి పాటిల్ వసంత్, బార్ కౌన్సిల్ మెంబర్ ఐలు రాష్ట్ర అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు. బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... ఐలు క్యాలెండర్ ముద్రించి న్యాయ వాదులకు ఉచితంగా పంపిణీ చేయటాన్ని అభినందించారు. ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయవాదుల కర్తవ్యాన్ని బోధించారు. బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌ను కలిసిన పెద్దగోపతి కాంగ్రెస్ నాయకులు

కొణిజర్ల,జనవరి12,(ప్రభాతవార్త): మండల పరిధిలో గల పెద్దగోపతి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దొడ్డా బాబు, ఊటుకూరు రంజిత్‌లను సస్పెండ్ చేస్తూ కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు గురువారం పత్రికా ప్రకటన విడుదల చేసిన సంగతి విధితమే. ఈ విషయమై సస్పెండ్ కాబడిన వారు శుక్రవారం స్పందించి స్థానిక వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్‌ను కలిశారు. అనంతరం కొణిజర్ల మండలంలో మాపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని వివరించామని తెలిపారు. కనీసం షోకాజ్ నోటీస్ కూడా ఇవ్వకుండా ఇటువంటి సస్పెండ్ విధానం అత్యంత బాధాకరం అని ఎమ్మెల్యేకు



విన్నవించామని తెలిపారు. ఈ విషయమై స్పందించిన ఎమ్మెల్యే సానుకూలంగా సమస్యను పరిష్కరిస్తామని, ఏ కార్యకర్తకు అన్యాయం జరగకుండా అండగా హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఊటుకూరు రంజిత్ మాట్లాడుతూ పోయిన డిసెంబర్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహోరాత్రులు శ్రమించి కష్టపడ్డానని, ఈ విషయం కొణిజర్ల మండలంలో ప్రతి ఒక్క నాయకుడికి తెలుసునని, మాపై స్థానిక కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు మాపై అంతర్గత విబేధాలు సృష్టించుకొని సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా మేము మా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలతోనే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చామని, ఆయన అడుగుజాడల్లో నడిచి కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపి మాపై సానుభూతి వ్యక్తం అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటింటికి అయోధ్య శ్రీరాముని అక్షింతలు పంపిణీ

కామేపల్లి, జనవరి 12 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో ఇంటింటికి అయోధ్య శ్రీరాముని అక్షింతలు శుక్రవారం పంపిణీ చేశారు. సాంప్రదాయబద్ధంగా భక్తి శ్రద్ధలతో గ్రామ పురవీధుల్లో శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ మాట్లాడుతూ.... 5దశాబ్దాలుగా యావత్ హిందూ సమాజం తమ ఆరాధ్యదైవం మర్యాద పురుషోత్తముడు శ్రీరామునికి ఆయన జన్మభూమిలో భవ్య మందిరం పునర్ నిర్మాణం కోసం ఉద్యమించింది. హిందువులు ఎన్నో కష్ట నష్టాలు కోర్చి ప్రాణాలర్పించారు. భారతదేశ చరిత్రలోనే విశిష్టమైన శుభ ఘడియ రోజు ఈ నెల 22అయోధ్యలో బాలరాముడు విగ్రహప్రాణప్రతిష్ట ఆ భవ్య రామ మందిరంలో 2న



రామ్ లలా, బాల రాముడు విగ్రహప్రతిష్టాపన మహా ఉత్సవం వైభవంగా జరుగనుంది. ఈ నేపథ్యంలో ఉత్సవానికి స్వాగతం పలుకుతూ అయోధ్యలో శ్రీరామునికి ఉపయోగించిన అక్షింతలను దేశవ్యాప్తంగా హిందువులందరికీ అందించాలని శ్రీరామ్ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు నిర్ణయించింది. గ్రామ ప్రజలందరి సహకారంతో మద్దులపల్లి గ్రామంలో ఇంటింటా అయోధ్య శ్రీరాముని అక్షింతల పంపిణీ కార్యక్రమంలో దారి పొడవున రామ భక్తులు మంగళ హారతులతో, బోనాలతో, కోలాటాలతో, పూలతో, పూర్ణకుంభంతో, సన్నాయి మేళాలతో, కాషాయ జెండాలతో ఇంటింటికి కరపత్రం, అక్షింతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాంబాబు, సీతారామయ్య, మోహన్‌రెడ్డి, రాజు, నర్సిరెడ్డి, శ్రీను, సురేష్, గోపి, ఉపేందర్, ముత్తయ్య, లక్ష్మీనారాయణ, వెంకన్న, హన్మంతరావు, సత్తిరెడ్డి, గోపాలకృష్ణ, హన్మంతయ్య, అప్పయ్య, రంగనాయకమ్మ, సరిత, విజయలక్ష్మీ, సుగుణమ్మ, వెంకమ్మ, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కనకయ్య



ఇల్లందు ఆర్బన్,జనవరి, (ప్రభాతవార్త12: గత 27 సంవత్సరాలుగా ప్రజా సమస్యలనఉ ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెలుతు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న వార్త



జాతీయదిన పత్రికకు సంబంధించిన 2024 వార్త క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు, మీడియా మిత్రుల సమక్షంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్త పత్రిక రిపోర్టర్లు మహేం దర్‌రెడ్డి, రాజేష్, ఇతర పత్రిక, ఎలక్ట్రానిక్‌రిపోర్టర్లు లక్ష్మణ్‌రావు, వెంకన్న, నాయకులు సాంబ, తాటి బిక్షం, సురేందర్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెలు వేసుకున్నవారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి




ఇల్లందు,అర్బన్,జనవరి, (ప్రభాతవార్త12: మండలంలోని సీఎస్‌పీ బస్తీ పరిధిలోని రాజీవ్‌నగర్ పరిధిలో ఖాళీ స్థలంలో పేదలు వేసుకున్న గుడిసెల వాసుల పై ఫారెస్టు అధికారులు పెట్టిన కేసులనుఎత్తివేయాలని డిమాండ్ చేస్తు సీపీఎం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగ సీపీఎం నాయకులు ఆలేటి కిరణ్, తాళ్ళూరి రమేష్‌లు మాట్లాడుతూ, ఖాళీగా ఉన్నప్రభుత్వం భుముల్లో పేదలు గుడిసేలు వేసుకుంటే అ భూమి మొదట ప్రభుత్వానిదని, కాదు సింగరేణి సంస్థకు చెందిందని తెలిపిన వారు. నేడు వారిపవరికి సంబంధం లేదని ఈ భూమి మాదేనంటు ఫారెస్టు అధికారులు నేడు పేదలపై కేసులు నమోదు చేయటం కష్టపూరితమైన చర్య అన్నారు. తక్షణమేవారి పై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేసారు. మన్యంమోహన్‌రావు, దారవాత్ సంతోష్, కోటమ్మ, సూజాత, అమ్మిరాజు, గోబ్రియా, ఏస్తేర్‌రాణి వెంకన్న సంధ్య, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి వివేకనందుడు ఆదర్శవంతుడు

ఇల్లందు,అర్బన్,జనవరి, (ప్రభాతవార్త12:



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివేకనందుడి జయంతి వేడుకలను శుక్రవారం ఘనం నిర్వహిం చారు. ఈ సందర్భంగ అధ్యాపకులు మాట్లాడుతూ, అమెరికాలోని చికాగోలో నిర్వహించిన సభలో పాల్గొన్న వివేకనంద భారతదేశ కీర్తి ప్రతిష్టలను చాటిన ఘనత ఆయనదన్నారు. నేటితరం యువతకువివేకానందుడుని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగ వివేకనందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళిలర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాలనపద్మ, సీవీడీసీ ప్రధాన కార్యదర్శి పులిగళ్ళ మాధవరావు, శేఖర్‌రాజు, బిందుశ్రీ, కిరణ్ కుమార్, ఇంద్రాణి, సరిత, సురేందర్, ఈశ్వర్, వెంకటేశ్వరరావు, యువకుమార్, లక్ష్మణరావు, వై సూజాత తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాసిస్టులను సన్మానించిన గ్రామస్తులు



కామేపల్లి, జనవరి 12 (ప్రభాతవార్త): జాతీయ ఔషధికుల దినోత్సవంను పురస్కరించుకొని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఫార్మాసిస్టులు ఎండి సిరాజ్ ఉనిషా, కొత్తపల్లి కృష్ణారావులను శుక్రవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. భాగం రామారావు, ప్రముఖ సామాజికవేత్త, జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత చిలుముల రమేష్ మాట్లాడుతూ... ఆ మందులు ఏ సమయానికి ఏ మందు ఎలా వాడాలో వివరించి, కొన్ని వ్యాధులకు ఆహారఅలవాట్లను కూడా వివరించి చెప్పె వాడు ఫార్మాసిస్ట్ మాత్రమే అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు మందులు ఇవ్వడంతో పాటు వివిధ జాతీయ స్కీమ్‌లను, ప్రోగ్రాంలను చేపట్టి వాక్సిన్స్‌లను వివిధ ఉప ఆరోగ్య కేంద్రాలకు ప్రతీ బుధ, శనివారాలలో పంపిణీ బాధ్యతలు నిర్వహించే వారు ఫార్మసిసస్టులు మాత్రమే అని తెలిపారు. పెరుగుతున్న కొత్త వ్యాధులు, క్రొత్త కాంబినేషన్ ఔషదాల పట్ల ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకుంటేనే ఫార్మాసిస్ట్ వృత్తికి సమాజంలో విలువ పెరుగుతుందని కామేపల్లి 104 ఎఫ్‌డీహెచ్‌ఎస్ ఫార్మాసిస్ట్ కొత్తపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జరుపల రమేష్, మార్కపూడి రాంబాబు, నర్సింహారావు, అమ్ము పాల్గొన్నారు.

## క్రికెట్ జట్టుకు టీషర్ట్‌లు అందజేత

బూర్గంపహాడ్, ప్రభాతవార్త : బూర్గంపహాడ్‌లో జరుగుతున్న క్రికెట్ పోటీలో పాల్గొన్న జట్టుకు స్వేరో రాష్ట్ర నాయకులు గొర్ల వీరబాబు టీషర్ట్‌లను అందజేశారు. క్రీడల్లో యువత రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని నింపుతాయన్నారు. క్రీడల విషయంలో తమ వంతు సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ భజన సతీష్, రిపోర్టర్లు కోట రమేష్, గోపి, అదేవిధంగా వైఎసీపీ బోర్నీ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు అనిల్, సారధి, సత్తిపండు, వెంకటేష్, నాగరాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## భద్రకాళీ సమేత వీరభద్రుడికి వెండి నాగాభరణం అందించిన తాళ్ళూరి జయశేఖర్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త : మండలం మోతెగడ్డ వీరభద్రస్వామికి తానా మాజీ అధ్యక్షుడు, తాళ్ళూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ తాళ్ళూరి జయశేఖర్, నీలిమ దంపతులు వెండి నాగాభరణం అందజేశారు. శుక్రవారం ఆలయాన్ని కుటుంబసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



అనంతరం వెండి నాగాభరణాన్ని ఆలయ ఈవో సుదర్శనానికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీయురాలు డా. గొట్టిపాటి అనితారాణి, ఇరవెండి మాజీఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ, జయశేఖర్ కుమారుడు సాయిపంచాక్షర్, కుమార్త భావన తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రలేబర్ కమీషనర్‌ను కలిసినశంకర్‌రెడ్డి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర లేబర్ కమీషనర్ కృష్ణఆదిత్య ఐఏఎస్, తెలంగాణ మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ ఎల్. నారాయణ, వేజ్‌బోర్డ్ సభ్యులు బేరర్‌లను శుక్రవారం ఐటీసీ బీఆర్‌టీయూ అధ్యక్షుడు సానికొమ్ము శంకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా



కలిశారు. ముందుగా పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సత్కరించారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు.

## సిహెచ్‌సిలో ముగ్గుల పోటీలు



**అశ్వారావుపేట రూరల్, జనవరి 12 (ప్రభాతవార్త):** స్థానిక కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లో శుక్రవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని వైద్యశాలలోని సిబ్బందికి ఈ ముగ్గుల పోటీలు నిర్వహించగా పలువురు ఆకర్షణీయమైన ముగ్గులను వేసి అలరించారు. వైద్యులు పరిశీలించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ విజయ్ కుమార్, ఆర్ఎంఒ కృష్ణకాంత్, డాక్టర్ అరుణ్ కాంత్, డాక్టర్ భవ్య, నర్సులు, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలపై అవగాహన



**అశ్వారావుపేట అర్బన్, జనవరి 12 (ప్రభాతవార్త):** కేంద్ర నరేంద్రమోడి ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కేంద్ర పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం స్థానిక పాత ఎంపిడిఓ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కేంద్రం ద్వారా అమలౌతున్న ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, సురక్ష యోజన, అటల్ పెన్షన్ యోజన, పోస్టల్ డిపార్ట్‌మెంట్ నుండి పోస్టల్ ఇన్సూరెన్స్, సుకన్య సమృద్ధి యోజన, రైతురుణాలు, సిఎం కిసాన్, ఆయుష్మాన్ భారత్, జన ఆరోగ్య యోజన, సైబర్ నేరాలు గురించి, బ్యాంక్ ఇతర సేవల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## గౌతమి స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



**అశ్వారావుపేట టౌన్, జనవరి 12 (ప్రభాతవార్త):** స్థానిక గౌతమి స్కూల్‌లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబురాలను నిర్వహించారు. పాఠశాల ఆవరణను పచ్చని తోరణాలతో, పూలతో సాంప్రదాయబద్ధంగా అలంకరించారు. విద్యార్థులు పలు వేషధారణలతో అలరించారు. రంగు రంగుల గాలిపటాలను ఎగుర వేయడం చేశారు. విద్యార్థులు పలు రకాల ఆకర్షణీయమైన ముగ్గులు వేసి రంగుల అద్దారు. సిబ్బంది పొంగలి చేసి చిన్నారులకు భోగిపళ్ళు పోశారు. అనంతరం భోగి మంటలు వేసి సంక్రాంతి ఆట పాటలు పాడారు. సంక్రాంతి పర్వదినాన్ని తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పెద్ద పండుగ అని సాంప్రదాయాలను మనం కాపాడుకోవాలని అవగాహన కల్పించారు. ముగ్గులు వేసిన వారికి బహుమతులు అంజదేశారు.

## హౌస్ కీపింగ్ పోస్టుకు దరఖాస్తు ఆహ్వానం

**అశ్వారావుపేట టౌన్, జనవరి 12 (ప్రభాతవార్త):** మండల కేంద్రం అశ్వారావుపేటలోని రింగ్‌రోడ్ సెంటర్ వద్ద గల మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో హౌస్ కీపింగ్ పోస్టు1 ఖాళీగా ఉందని ప్రిన్సిపాల్ సంగీత శుక్రవారం పేర్కొన్నారు. హౌస్ కీపింగ్ పోస్టుకు గాను అర్హులైన అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్‌లతో మరియు బయోడేటా ఫామ్‌తో జత పరచి ఈనెల 17వ తేదీ లోపు సమర్పించాలని సూచించారు. దీనికి కేవలం మహిళ అభ్యర్థులు మాత్రమే అర్హులని వివరాలకు 9182343874 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

## 17న పట్టుబడిన ఇసుక వేలంపాట

**అశ్వారావుపేట రూరల్, జనవరి 12 (ప్రభాతవార్త):** మండలంలో పట్టుబడిన ఇసుకను ఈనెల 17న వేలం పాట నిర్వహిస్తున్నట్లు తహశీల్దారన కృష్ణ ప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న 14 ట్రక్కుల ఇసుకను ఇటీవల పట్టుకోవడం జరిగిందని తెలిపారు. అట్టి ఇసుకను 17వ తేదీ ఉదయం 10గంటలకు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వేలంపాట నిర్వహించడం జరుగుతుందని మండలంలో ఆసక్తి గల వారు నిబంధనల మేరకు వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

## దమ్మపేటలో మహేష్ అభిమానుల సందడి



**దమ్మపేట, జనవరి 12 (ప్రభాతవార్త):** సినీ నటుడు మహేష్‌బాబు నూతనంగా నటించిన గుంటూరు కారం చిత్రం విడుదల సందర్భంగా మండల కేంద్రం దమ్మపేటలో మహేష్ అభిమానులు శుక్రవారం సందడి చేశారు. గుంటూరుకారం సినిమా వేస్తున్న థియేటర్ వద్ద మహేష్ అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచు కున్నారు. గుంటూరు కారంలో మహేష్‌బాబు నటన అద్భుతంగా ఉందని చిత్రం భారీ విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ అభిమానులు దారా శ్రీను, లక్ష్మణ్, సాయి, మంగారావు, సోను, అమర్‌ప్రసాద్, మారేష్, నరేష్, గుప్త తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాల విద్యార్థుల ధర్నా



**అశ్వారావుపేట అర్బన్, జనవరి 12 (ప్రభాతవార్త):** అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు శుక్రవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్‌లో గల ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయంకు చెందిన స్థలం 100 ఎకరాలు ప్రభుత్వం హైకోర్టుకు కేటాయించడంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వ్యవసాయ కళాశాలల విద్యార్థులు నిరసనలకు పిలుపు నిచ్చారు. ఈ నేపథ్యంలో స్థానిక కళాశాల ముందు రాష్ట్రీయ రహదారిపై విద్యార్థులు బైఠాయించి జీఓ నెంబర్ 55ను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

## మండల నాయకులతో మాజీ ఎమ్మెల్యే మెచ్చా సమావేశం



**అశ్వారావుపేట అర్బన్, జనవరి 12 (ప్రభాతవార్త):** మండలంలోని బిఆర్ఎస్ నాయకులతో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శుక్రవారం సమావేశమయ్యారు. నాయకులు డికెఎం మహిపాల్ ఇంటి వద్ద జరిగిన సమావేశంలో మెచ్చా మాట్లాడుతూ మండల నాయకులు, కార్యకర్తలు ఎవరూ అధైర్య పడవద్దని అన్నారు. మాజీ సిఎం కెసిఆర్ త్వరలోనే ప్రజా క్షేత్రంలోకి వస్తారని మనం ప్రతిపక్ష పాత్ర పోషిస్తూనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను 100రోజుల్లో అమలయ్యే విధంగా ప్రజల తరపున పోరాడాలన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు అందరూ కలిసి కట్టుగా పనిచేసి మన సత్తా చాటాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, యుఎస్ ప్రకాషరావు, కోటగిరి సీతారామస్వామి, జూపల్లి రమణారావు, భూక్యా ప్రసాదరావు, సంక ప్రసాద్, కాసాని చంద్రమోహన్, వైస్ ఎంపిపి చిట్టూరి ఫణీంద్ర, శీమకుర్తి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకనందుని జయంతి ఉత్సవం

**అశ్వారావుపేట రూరల్, జనవరి 12 (ప్రభాతవార్త):** మండల కేంద్రం అశ్వారావుపేటలోని నాలుగు రోడ్ల కూడలిలో గల స్వామి వివేకనంద విగ్రహం వద్ద వివేకానందుని 161వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ముందుగా పతాక ఆవిష్కరణ జరిపి అనంతరం వివేకనందుని విగ్రహానికి జారె పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జారె మాట్లాడుతూ వివేకనందుడు మానవాళికి చేసిన సేవలను కొనియాడారు. హిందుమత విశిష్టతను దేశం నలుమూలల చాటిచెప్పిన మహనీయుడు వివేకనందుడు అని అన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అం దేశారు. ఈ కార్యక్రమంలో జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రం, అట్టం రమ్య, వికెడివి కళాశాల ప్రిన్సిపాల్ వి శేషుబాబు, తనికెళ్ళ రవి కుమార్, శ్రీనివాసరాజు, కొఠారు చలపతిరావు, చెన్నకేశవరావు, సత్యనారాయణ చౌదరి, పాషా పాల్గొన్నారు.




## పుండారీకాక్ష 28వ శాస్త్రి వర్ధంతి



**దమ్మపేట ఏజెన్సీ, జనవరి 12, (ప్రభాతవార్త):** అమర జీవి చామర్తి పుండారీకాక్షశాస్త్రి 28వ వర్ధంతి సీపిఎం మండల కార్యాలయం సుందరయ్య భవన్‌లో జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా లక్ష్మీ నారాయణ అధ్యక్షతన జరిగింది. ముందుగా పుండారీకాక్ష శాస్త్రి చిత్ర పటానికి జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్‌రావు, దొడ్డా లక్ష్మీ నారాయణ పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ పుండారీకాక్ష శాస్త్రి సనాతన బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి ప్రపంచంలోనే మహోత్తరమైన కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరిస్తూ ఎర్ర జెండా చేత బూని పేద ప్రజల కోసం పని చేశారన్నారు. మండలాల ఏర్పడిన మొట్టమొదటి సారి సిపిఎం పార్టీ దమ్మపేట మండల కార్యదర్శిగా పని చేశారు. పేదలకు ఇళ్ళు ఇ ప్పించారు. తను పురోహితం చేస్తూ వచ్చిన ఆధాయాన్ని పేద ప్రజల శ్రేయస్సు పాటు పడ్డారని కొనియాడారు. అటువంటి మహనీయుడు బాటలో ఆయన కుమారుడు సాయిప్రసాద్ శాస్త్రి ఆయన ఆశయస్ఫూర్తి పనిచేయడం హర్షించదగిన విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీసిసి హమాలీలు బోగి సత్యానారాయణ, నర్సింహారావు, కామినేని రమేష్, సునావత్ బాలయ్య, కొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

**దమ్మపేట ఏజెన్సీ, జనవరి 12, (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పలు సమస్యలపై ప్రజా సంఘాలు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు వినతిపత్రాలు అందజేయడం జరిగింది. ఈ



సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రగడ్డ భాస్కర్‌రావు మాట్లాడుతూ దమ్మపేటలో సుమారు 120 కుటుంబాలు నివాసం ఏర్పాటు చేసుకున్నాయని వారికి విద్యుత్; త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే పంచాయతీ కార్మికులకు ఎన్నికల్లో మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఆరోగ్య భద్రత వేతనం పెంచే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఆటో వర్కర్లు మరియు పేయింటింగ్ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి బ్యాంకు రుణాలు తక్కువ వడ్డీతో మంజూరయ్యే విధంగా వర్తింప జేయాలని, అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందివాలని కోరారు. ఎమ్మెల్యే జారె స్పందిస్తూ ప్రజలకు ఇచ్చిన ప్రతి సంక్షేమ పథకం అమలు అవుతుందని, మీ సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కక్కిరాల రమేష్, శ్రీరామ వెంకట్రావు, చామర్తి గోపి శాస్త్రి, సిపిఐ జిల్లానాయకులు తంగెళ్లమూడి శివ కృష్ణ, సహాయ కార్యదర్శి సుంకుపాక ధర్మ, కూకలకుంట సత్యనారాయణ, వీరలక్ష్మీ, సీత, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు



# మానవ సమాజ శ్రేయస్సు ముఖ్యమన్న వివేకానంద స్వామి

**కారేపలి, జనవరి 12, (ప్రభాతవార్త :** అన్ని మతాల సారంశం ఒకటేనని మానవ సమాజ శ్రేయస్సు ముఖ్యమన్న వివేకానందస్వామి బోధనలు నేటి సమాజానికి అవసరమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం అన్నారు. వివేకానంద జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ యువజనోత్సవాలను ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రధానాచార్యులు మీటకోటి సింహాచలం మాట్లాడుతూ.... యువజనోత్సవాల ప్రాముఖ్యతను వివరిస్తూ స్వామి వివేకానంద స్వామి అసలు పేరు నరేంద్రనాథ్ దత్తా తెలుపుతూ 1863 జనవరి 12న కలకత్తాలో జన్మించారన్నారు. అమెరికా, షికాగోలో జరిగిన విశ్వమత సమ్మేళనంలో పాల్గొని అన్ని నదులు సముద్రంలో కలిసినట్లే... అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, మానవ



సమాజ శ్రేయస్సే ముఖ్యమని సూచించారు. స్వామి వివేకానంద ప్రధాన సూక్తి బలమే జీవనం. బలహీనత మరణం అని చెప్పారు. స్వామి వివేకానంద సూక్తులను విద్యార్థులు, యువతి యువకులు ఆదర్శంగా తీసుకొని ఉజ్వల భవిష్యత్తును సాధించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు స్థానిక సినిమా హాల్ సెంటర్ వరకు ర్యాలీ చేశారు. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి, పూలు జల్లి స్వామి వారి సూక్తులను ఇంకోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు మోహన్, జయప్రకాష్, అధ్యాపకులు మల్లిక, దుర్గాప్రసాద్, వనిత, పార్థసారథి, రమ, లక్ష్మీనారాయణ, యాకయ్య, రాంబాబు, ఖాసీం, బాబురావు, కవిత, కృష్ణవేణి, పాషా, సుధీర్, సతీష్, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు తక్షణమే పట్టా హక్కులు కల్పించాలి....



**ఫారెస్ట్ వారి దాడులను ఖండిస్తున్నాం...**

**కారేపల్లి, జనవరి 12, (ప్రభాతవార్త :** సింగరేణి మండలం ఎర్రబోడు మాణిక్యారం పరిధిలోని ఆదివాసీ పేద గిరిజన, గిరిజన నేతర రైతుల 200ఎకరాల భూములను ఫారెస్ట్ శాఖ ప్లాంటేషన్ పేరుతో భూములను ఆక్రమించుకొని ప్లాంటేషన్ ఏర్పాటు చేశారని, తక్షణమే రైతులకు పొట్టహక్కులు కల్పించాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వై ప్రకాష్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో శుక్రవారం మాట్లాడుతూ.... రైతులకు ప్రత్యామ్యాయంగా భూములను చూపిస్తామని చెప్పి కాలయాపన చేస్తూ దాటివేస్తున్న క్రమంలో ఇట్టి విషయాన్ని ప్రభుత్వ రెవిన్యూ ఫారెస్ట్ అధికారుల దృష్టికి పలుమార్లు రైతులు తీసుకెళ్ళారన్నారు. ఏలాంటి న్యాయం రైతులకు జరగని కారణంగా అవేదనకు గురైన రైతులు తమ భూములలో ఫారెస్ట్ వారు వేసిన చెట్లను తొలగించినారనే నెపంతో వారి గ్రామాలపై దాడులు చేయడం, అలాగే చర్చల పేరుతో మండల కేంద్రానికి పిలిచి సీపీఎం పార్టీ కార్యాలయంలోఉన్న రైతులకు ఆఫీసు పై దాడి చేసి అరెస్టు చేయటానికి పూనుకోవటం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. చట్టానికి లోబడి ఉండవల్సిన అధికారులే చట్టాన్ని అక్రమంగా తమ చేతులలోకి తీసుకొని రైతులపై పార్టీ కార్యాలయంపై దాడులు చేయుటం సరి అయిందేనా...? ఈ సమస్య భవిష్యత్తులో మండల జిల్లా సమస్యగా ఆందోళన రూపాలు దాల్చకముందే ప్రభుత్వాధికారులు పరిశీలించాల్సిందన్నారు. సంబందిత బాధిత రైతులకు వారి భూములు వారికే కేటాయించి పట్టా హక్కులు కల్పించాలని రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేని యెడల జరిగే ఆందోళనలకు పరిణామాలకు ఫారెస్టు వారే బాధ్యత వహించవల్సి వస్తుందని పేర్కొన్నారు. న్యూడెమోక్రసీ నాయకులు కె శ్రీనివాస్‌రెడ్డి, కోయిల శ్రీనివాస్, కుర్ర శ్రీనివాస్, వై జానకి, గురవయ్య, రామ్మూర్తి, బి వీరు, కోమల్, రాంజీ తదితరులు రైతులకు సంపూర్ణ మద్దతు పలికారు.

# అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతం వేడుకలు

**కారేపల్లి, జనవరి 12, (ప్రభాతవార్త :** సింగరేణి మండలం గేటు కారేపల్లిలో గల అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం శ్రీమంతం వేడుకలు నిర్వహించారు. గ్రామ పంచాయితీ కార్యదర్శి కృష్ణవేణితో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్‌వైజర్ రాధ మాట్లాడుతూ.... గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని గర్భిణీలకు సూచించారు. రక్తహీనత లేకుండా పాలు, గుడ్లు, ఆకుకూరలు తీసుకోవాలని ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రంలో ఒక పూట భోజనంలో పాలు, గుడ్లు, పౌష్టికాహారంతో కలిగిన భోజనం చేయాలని వాళ్ళకు అవగాహన కల్పించారు. ప్రతి నెల ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా మహిళలకు ఆరోగ్య రక్షణ కోసం చంటి పిల్లల ఎదుగుదల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌష్టికాహారాన్ని అందిస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరూ అంగన్వాడీ సెంటర్ల సేవలను సద్వినియోగం



చేసుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలని, మహిళలకు, గర్భిణీలకు, చంటి పిల్లల తల్లులకు, చిన్నారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గేట్ కారేపల్లి గ్రామ సర్పంచ్ భూక్యా కల్పన, అంగన్వాడీ టీచర్లు విజయ, నాగమణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాదినేని నిఖిత పుట్టినరోజు వేడుకలు

**వైరా,జనవరి12,(ప్రభాతవార్త:** వైరా మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత దుర్గాప్రసాద్ కూతురు చిరంజీవి మాదినేని నిఖిత(బర్లాంద్) పుట్టినరోజు వేడుకలు వాసవి మండపంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేద మహిళకు రూ.7వేలు అయిన కుట్టుమిషన్‌ను, రూ.2వేలు విలువైన నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాదినేని సునీత మాట్లాడుతూ మా పాప పుట్టినరోజు సందర్భంగా నిత్యవసర సరుకులు పేద మహిళలకు అందించడం సంతృప్తికరంగా ఉందని ఆమె అన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్‌వైరా పెనుగొండ ఉపేందర్‌రావు సారథ్యంలో జిల్లాలోని అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి క్లబ్ నెంబర్‌వన్‌లో ఉంచారని, గత 8 నెలల కాలంగా నిరుపేద మహిళలకు 50 కుట్టుమిషన్‌లు, దివ్యాంగులకు ట్రైసైకిల్స్ 15 అందించామని నిరుపేదలను అభాగ్యులను ఆదుకోవడం వైరా లయన్స్‌క్లబ్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని సునీత తెలిపారు. జీవన ఉపాధి కోసం క్లబ్‌ను సంప్రదించిన వారికి మాత్రమే కుట్టుమిషన్‌లు అందించామని తెలిపారు. నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడంలో లయన్స్‌క్లబ్ ముందు ఉంటుందని సునీత తెలిపారు. క్లబ్ అధ్యక్షులు ఉపేందర్‌రావు మాట్లాడుతూ ప్రతి మనిషికి సహాయపడటంలోనే మానవత్వం వెల్లి విరుస్తుందని ఈ రోజు నిరుపేదలకు సహాయం అందించడంలో క్లబ్ ద్వారా సునీత ప్రసాద్‌లను ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కేక్ కటింగ్ చేసి క్లబ్ సభ్యులందరూ మాదినేని నిఖితకు పుట్టినరోజు శుభాకాంక్షలు




తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య,ట్రెజరర్ చింతలపూడి వెంకటేశ్వరరావు, కొల్లా రాంబాబు, మాదినేని దుర్గాప్రసాద్, పులి కృష్ణార్జున్‌రావు, చెరుకూరు శ్రీనివాసరావు, కొమిరిశెట్టి శ్రీధర్, కట్ల సురేష్, తాటికొండ రాము, కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, రాయపూడి వెంకటేష్, రంగా సత్యనారాయణ, రంగా వాసవి, వజినేపల్లి సునీత, మిట్టపల్లి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.




# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్లు, పండ్లు, పాలు పంపిణీ

**కారేపల్లి,జనవరి 12, (ప్రభాతవార్త**



లంబాడి సంస్కృతి సంఘం మండల అధ్యక్షులు భూక్యా రాంకోటి సోదరుడు రాము 3వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రమైన కారేపల్లిలో గల ప్రభుత్వ వైద్యశాలలో పాలు, పండ్లు, బ్రెడ్లు రోగులకు పంపిణీ చేశారు. రామకోటి కుటుంబ సభ్యులు, స్నేహితులు వైద్య సిబ్బందితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా రామకోటి మాట్లాడుతూ.... సోదరుడు రాము మృతి చెంది 3సంవత్సరాలు దాటిన అతని జ్ఞాపకాలు మమ్మల్ని మరిచిపోకుండా చేస్తున్నాయని ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసి ఎంతో మంది విద్యార్థులకు మార్గదర్శకుడిగా మారారని గుర్తు చేసుకున్నారు. ప్రతి సంవత్సరం రాము వర్ధంతి రోజున తమ కుటుంబ సభ్యులు సమాజపరంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని శ్రేష్ఠ, హిమబిందు, హెచ్‌వి పద్మ, రాంకోటి రాథోడ్, సెట్ రామ్, బన్సీలాల్, రాంబాబు, రవికుమార్, రాజ్‌కుమార్, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# అమలవుతున్న పథకాలను పోడు రైతులకు కొనసాగించాలి...

**కారేపల్లి,జనవరి 12, (ప్రభాతవార్త :**



పోడు రైతులకు పట్టాలివ్వడంతో పాటు అమలవుతున్న పలు పథకాలను కొనసాగించాలని సింగరేణి ఎంపీపీ మాలోత్ శకుంతల, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్‌నాయక్‌లు శుక్రవారం పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో సింగరేణి మండలానికి చెందిన ఎంపీపీ, జడ్పీటీసీలు పోడు సాగుదారుల అంశంపై పాల్గొన్న చర్చలోన వారు మాట్లాడుతూ.... ఎన్నో సంవత్సరాల నుంచి పోడు సాగు చేసుకుంటూ జీవిస్తున్నటువంటి రైతుల సమస్యలు న్యాయమైనవన్నారు. గ్రామాలలో గత కొన్ని సంవత్సరాల నుంచి పోడు సాగు చేసుకుంటూ ఎందరో గిరిజన, గిరిజనేతర రైతులు జీవిస్తున్నారని తెలుపుతూ వారికి జీవనాధారం ఆసేద్యపు భూమి అని అన్నారు. ఆ భూమిపై ఇటీవల ఫారెస్ట్ అధికారులు సాగు చేయవద్దని వారిపై తప్పుడు కేసులు పెట్టుతూ ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఇది చట్టవిరుద్ధమని, గత ప్రభుత్వం పోడు సాగు చేసుకుంటున్నటువంటి రైతులకు పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయడంతో పాటు రైతులకు గిరి వికాస్ పథకం, రైతుబంధు అమలు చేసినట్లు తెలిపారు. త్వరలో మిగతా రైతులకు కూడా నూతన ప్రభుత్వం పట్టాలిస్తానిన హామీ ఇచ్చింది. నూతన ప్రభ్వుత్వం ఆ రైతుల సమస్యలపై నిర్ణయం తీసుకునే వరకు ఫారెస్ట్ అధికారులు వారి జోలికి వెళ్ళొద్దని వారు సూచించారు. ఈ సమావేశంపై తీర్మానం చేశామని వారు తెలిపారు.

# కమలాపురంలో తలసేమియా రక్త పరీక్షలు

**కారేపల్లి, జనవరి 12, (ప్రభాతవార్త :** పల్లెలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాత కమలాపురం సర్పంచ్ గుగులోత్ పద్మామంగా శుక్రవారం పేర్కొన్నారు. గ్రామంలో విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రీషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ.... గర్భిణీలు ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పు చేసుకోవటం వలన ప్రోత్సాహకాలు, న్యూట్రీషన్ కిట్స్ అందుతాయన్నారు. గర్భిణీలు, చిన్నారులకు వైద్య సిబ్బంది నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా తలసేమియా రక్త పరీక్షలను నిర్వహించి ఆన్‌లైన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ధరావత్ కళావతి, విజయ, అంగన్వాడీ టీచర్ అనసూయ, గ్రామపెద్దలు కొత్త వెంకట్, కొడిమ్యళ్ళ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**సత్తుపల్లి,జనవరి 12, (ప్రభాతవార్త):** సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో వాసవిక్లబ్ సత్తుపల్లి గ్రేటర్, సత్తుపల్లి మండల, పట్టన ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గులపోటీల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ హాజరై ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని ప్రారంభించారు మహిళలకు, విద్యార్థినీ, విద్యార్థులకోసం సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళలు ముగ్గుల పోటీలకు ప్రోత్సహించిన వాసవి, మరియు ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులను డా. దయానంద్ అభిందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషన్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ గుండు శ్రీనివాసరావు, వాసవి ప్రముఖులు ఏపూరి పురుషోత్తమరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, పట్టణ అర్యవైశ్య సంఘం అధ్యక్షులు సోమిశెట్టి శ్రీధర్,వాసవి క్లబ్ గవర్నర్ గుండుపల్లి శ్రీనివాసరావు , వాసవి గోల్డెన్ గంగిశెట్టి గంగాధర్ జగదీష్, వాసవి మరియు ఆర్యవైశ్య ప్రముఖులు ఈ కార్యమంలో పాల్గొన్నారు.



# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

**కల్లూరు, జనవరి 12, (ప్రభాతవార్త):** మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం కల్లూరు మండలంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. చంద్రుపట్ల గ్రామానికి చెందిన కాటంనేని వెంకటేశ్వరరావు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకట నర్సయ్య చిత్రపటానికి నివాళులర్పించి,



కుమారుడు కాటంనేని రమణయ్య, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే చంద్రుపట్ల గ్రామంలో కాలు విరిగి



అనారోగ్యంతో బాధపడుతున్న దొడ్డపనేని కోటయ్య (రామారావు), వెంకటేశ్వరరావు, దొడ్డపనేని భద్రయ్యలను సండ్ర పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్, సీనియర్ నాయకులు డాక్టర్ లక్కినేని రఘు, ఎఎంసి మాజీ వైస్ ఛైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వల్లభనేని భాస్కరరావు, సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, జక్కంపూడి కిషోర్, మాజీ జట్పీటిసి మేకల కృష్ణ, నాయకులు కాటేపల్లి రజనీకాంత్, కొరకొప్పు ప్రసాద్, వల్లభనేని శ్రీనివాసరావు, పోట్రు కిరణ్, సోషల్ మీడియా ప్రతినిధి సీహెచ్. కిరణ్, వల్లభనేని పవన్, దొడ్డపనేని రవి, పైళ్ళ విశ్వనాథం, వైస్ సర్పంచ్ కొమ్మిని రామారావు, పైళ్ళ రాధాకృష్ణ, పైళ్ళ రామారావు, పెద్దబోయిన



నారాయణరావు, తన్నీరు శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ నాయకులు బొక్కా వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి రమేష్, పాగా ఆదాం, బీరవల్లి పురుషోత్తం, అంజారావు, బాబురావు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో కూడారై ఉత్సవం



**కల్లూరు, జనవరి 12, (ప్రభాతవార్త):** కల్లూరులోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవాలయంలో కూడారై ఉత్సవాన్ని భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 108 పాత్రలతో ప్రసాదాన్ని నివేదన చేసి, భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధనుర్మాస కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పరిపాలనాధికారి ఎస్‌విడి. ప్రసాద్, అర్చకులు రామాచార్యులు, భక్తులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ పూర్తి

**కల్లూరు, జనవరి 12, (ప్రభాతవార్త):**



కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో పూర్తైనట్లు ఆర్డీఓ అశోక్ చక్రవర్తి తెలిపారు. జనవరి 7 నుంచి 12 వరకు డివిజన్‌లో దరఖాస్తులను ఆన్‌లైన్ చేయటం పూర్తి అయినట్లు ఆర్డిఓ తెలిపారు. కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి మున్సిపాలిటి, తల్లాడ, వేంసూరు మండలాలకు చెందిన ప్రజాపాలన ఆర్జీలు ఆన్‌లైన్ పూర్తైనట్లు ఆర్డిఓ పేర్కొన్నారు. డివిజన్ స్థాయిలో వచ్చిన దరఖాస్తులను మొత్తం 1,06,505 ఆన్‌లైన్ అనుసంధానం చేయడం జరిగిందని పేర్కొన్నారు. వాటిని మరోసారి సమీక్ష చేసి తప్పులు లేకుండా సవరణలు చేయడం పూర్తైనట్లు వివరించారు. క్లుప్తంగా వివరంగా పూర్తి చేసిన తహశీల్దార్, ఎంపిడిఓ, డిప్యూటి తహశీల్దార్, ఆర్ఐలకు ఆర్డిఓ ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యే మట్టా రాగమయి పరామర్శలు



**కల్లూరు, జనవరి 12, (ప్రభాతవార్త):** కల్లూరు మేజర్ గ్రామ నాయకులు యనుముల రాము తండ్రి కీ.శే. యనుముల వెంకయ్య మృతిచెందగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా రాగమయి విజయ్‌కుమార్ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సండ్ర పరామర్శ



**తల్లాడ, జనవరి 12, (ప్రభాతవార్త):** ఇటీవల గాయపడ్డ తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన ఎంపిటిసి కోపెల కనకయ్యను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దూపాటి భద్రరాజు, దుగ్గిదేవర వెంకటలాల్, తూము శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## అయోధ్య బాలరాముని తలంబ్రాలు ఇంటింటికి పంపిణీ

**సత్తుపల్లి,జనవరి 12, (ప్రభాతవార్త):**



అయోధ్యలో ఈనెల 22న బాలరామున్ని పుణప్రతిష్ట బృహోత్తర కార్యక్రమాన్ని నిర్వహించనున్న దృష్ట్యా ఆ స్వామి సన్నిధి నుండి వచ్చిన అక్షితలను ఇంటింటికి తిరిగి రామ భక్తులు పంపిణీ చేశారు. ఆ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని దేవాలయ ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో వేంసూరులో ఇంటింటికి తిరిగి అక్షితలను అందరికీ అందజేసి శ్రీ రాముని పుణ ప్రతిష్ట రోజున సాయంత్రం 5. గంటలకు ఐదు దీపాలు వెలిగించాలని ప్రచారం చేస్తూ అక్షితలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు మహిళా అధ్యక్షులు బొంత విజయలక్ష్మీ, కొప్పుల కుమారి, రావి శ్రీదేవి, మోరంపూడి రాణి, శ్రావణి, రాణి రుద్రమ దేవి, నాయుడు గోపాల స్వామి, చెల్లి రాజేశ్వరరావు, కొండల్ కృష్ణ, వెంకట్, చెన్నారావు, వెంకన్న, తదితర భక్తులు పాల్గొన్నారు.

## ల్యాబ్‌టాప్ వితరణ ఇచ్చిన ఎంపి బండి



**సత్తుపల్లి,జనవరి 12, (ప్రభాతవార్త):** సత్తుపల్లి మండలం, గంగారం గ్రామానికి చెందని రాచమళ్ల భవ్యశ్రీ ఫ్యాషన్ డిజైనింగ్ మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్‌లో 62వ ర్యాంకుతో జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో సీటు సాధించింది. ఉన్నత చదువులు చదవడానికి ల్యాబ్‌టాప్ కావాలని విద్యార్థిని తల్లిదండ్రులు రాచమల్ల రవికుమార్, నాగమణి కోరిక మేరకు హెట్రో డ్రగ్ అధినేత, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్, రాజ్య సభ సభ్యులు డా. బండి పార్థసారథిరెడ్డి ల్యాబ్‌టాప్‌ను ఏర్పాటు చేశారు. సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం విద్యార్థిని భవ్యశ్రీకి అందజేశారు. అనంతరం సండ్ర మాట్లాడుతూ పుట్టిన ప్రాంతానికి సేవ చేయాలనే సంకల్పంతో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు చేయూతగా సేవా కార్యక్రమాలతో అండగా నిలుస్తున్న రాజ్య సభ్యులు బండి పార్థ సారథిరెడ్డికి సండ్ర ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థిని ఉన్నత చదువుల్లో మరింతగా రాణించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ ఛైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ నాయకులు దొడ్డాశంకర్‌రావు, యాగంటి శ్రీనివాసరావు, సత్తుపల్లి టౌన్ కార్యదర్శి మల్లూరు అంకం రాజు, పర్వతనేని వేణు, కొప్పుల అవినాష్, బి. బాలాజీ రెడ్డి, జి. వెంకి తదితరులు పాల్గొన్నారు.

## ఫస్ట్ లుక్ ఫ్యాషన్స్‌ను ప్రారంభించిన డాక్టర్ మట్టా దయానంద్



**కల్లూరు, జనవరి 12, (ప్రభాతవార్త):** కల్లూరు మేజర్ గ్రామపంచాయితీకి చెందిన షేక్ బాజి బ్రదర్స్ వారి ఫస్ట్ లుక్ ఫ్యాషన్స్ నూతన షాప్‌ను శుక్రవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ప్రారంభించారు. వ్యాపారం అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంద శాతం ఆన్‌లైన్ ప్రక్రియ విజయవంతం

## -జిల్లా అడిషనల్ కలక్టర్ డి.మధుసూదన్‌నాయక్



*నేలకొండపల్లి, జనవరి 12 (ప్రభాతవార్త):* గత నెల 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల ధరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ నూటికి నూరు శాతం విజయవంతమైందని జిల్లా అడిషనల్ కలక్టర్ డి.మధుసూదన్‌నాయక్ వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభల ధరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ధరఖాస్తుల నమోదు వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలక్టర్ డి.మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలం నుండి రెండు టీమ్‌లను ఏర్పాటు చేసి ప్రజాపాలన గ్రామసభల నుండి వచ్చిన ధరఖాస్తులను స్వీకరించామని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రజల నుండి 4,88,300 ధరఖాస్తులు అందాయని వాటిని జిల్లా కలక్టర్ ఆదేశాల మేరకు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ చేపట్టినట్లు ఆయన చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన ధరఖాస్తులను అన్నింటిని 100 శాతం ఆన్‌లైన్ నమోదు చేసి మండల అభివృద్ధి అధికారి, స్పెషలాఫీసర్ ద్వారా జిల్లా కలక్టర్‌కు నివేదికను పంపనున్నట్లు ఆయన చెప్పారు. ఆతదుపరి ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి సంక్షేమ పథకాల మంజూర్ వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన చెప్పారు. నేలకొండపల్లి మండలం నుంచి వచ్చిన 22,350 ధరఖాస్తులను ఆన్‌లైన చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల స్పెషలాఫీసర్ బివి రమణ, ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ జి.అనురాధబాయి, మండల పరిషత్ సూపరిండెంట్ బండి భాస్కరరావు, ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## చిత్రలేఖనంలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన గురుకుల విద్యార్థులు



*ముదిగొండ,జనవరి 12, (ప్రభాతవార్త ):* రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో ముదిగొండ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు ప్రతిభ జాతి అగ్రస్థానం కైవసం చేసుకున్నారు. ఈ నెల 9న హైదరాబాదులో నిర్వహించిన ఎస్‌పిఎల్ఎఎస్‌హెచ్-2024పోటీలలో గురుకుల పాఠశాల విద్యార్థి ఆబ్జెక్టివ్ డ్రాయింగ్, జూనియర్ విభాగంలో టీగుల్పిన్ ప్రథమ బహుమతిని సాధించారు. 7వ తరగతి విద్యార్థి జి హేమంత్ ద్వితీయ బహుమతిని సాధించారు. విద్యతో పాటు చిత్రలేఖనంలో రాష్ట్రస్థాయిలో గురుకుల విద్యాలయాలకు చెందిన విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర ర్యాంకులను కైవసం చేసుకోవడం పట్ల కార్యదర్శి నవీన్, నికోలన్, జాయింట్ సెక్రటరీ శారద, వెంకటలక్ష్మీ, జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ ప్రత్యూష, ప్రిన్సిపాల్ నరేంద్రకుమార్, వాయిస్ ప్రిన్సిపాల్ ఉపేందర్, షాహిన్, ఆర్ట్ టీచర్ అభినందించారు.

## విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలను తెలియపరచాలి:



*వైరా,జనవరి12,(ప్రభాతవార్త):* విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులు విద్యతో పాటు తెలుగు సంస్కృతి సంప్రదాయాలను ప్రోత్సహించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అన్నారు. వైరా న్యూలిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులతో ఈ విద్యాసంస్థ రాష్ట్రస్థాయి ఉత్తమ ఫలితాలు సాధిస్తుందని కొనియాడారు. ఈ పాఠశాల స్థాపించిన అనతికాలంలోనే ఉత్తమ ఫలితాలతో ఎంతో కీర్తి ప్రతిష్టలను సాధించిందని చెప్పారు. పదో తరగతితో పాటు పోటీ పరీక్షల్లో ఈ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో తమ సత్తాను చాటుతున్నారని, ఈ పాఠశాల ఖమ్మం జిల్లాకే తలమానికంగా నిలిచిందని, విద్యతో పాటు తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ఈ పాఠశాల యాజమాన్యం పెద్ద పీఠ వేస్తుందని తెలుగుతనం ఉట్టిపడేలా ఈ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ పాఠశాలలో ప్రదర్శించిన పూరిళ్ళు, రంగవల్లులు, ఎడ్లబండి, ఎడ్లు, డుడు బసవన్నలు, బొమ్మల కొలువుతో పాటు విద్యార్థిని, విద్యార్థుల సాంప్రదాయ దుస్తుల అలంకరణలు పల్లెటూరి వాతావరణానికి జీవం పోసినట్లుగా ఉన్నాయని, తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థులకు అందిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ పాఠశాల లోగిళ్ళలో సంక్రాంతి శోభ ఉట్టిపడింది. గ్రామీణ ప్రాంత వేషధారణలతో విద్యార్థిని, విద్యార్థులు ఆకట్టుకునానరు. లక్ష్మీపూజతో ప్రారంభమైన సంబరాలు పాల్పంచుకొని పొంగలి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం బోడి మంటలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైరమన్ జైపాల్, పాఠశాల కరస్పాండెంట్ పోతినేని భూమేశ్వరరావు, డైరెక్టర్లు కుర్రా సుమన్, డాక్టర్లు కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సదాశివపురంలో ముగ్గుల పోటీలు విజయవంతం



*నేలకొండపల్లి, జనవరి 12 (ప్రభాతవార్త):* సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం సదాశివపురం గ్రామం నందు నిర్వహించిన ముగ్గుల పోటీలు విజయవంతమైనాయి. ఈ పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పాలడుగు పూర్ణచంద్రప్రసాదు, ప్రధాన కార్యదర్శి యలమద్ది లెనిన్, కోశాధికారి తెల్లగొర్ల చిన్న లింగస్వామి, సభ్యులు మచ్చ రఘుపతిరావు, మచ్చ రేణుక, వెల్లంపల్లి శ్రీనివాసరావు, ఏటుకూరి ప్రకాశరావు, పీర్లెస్‌చారి, పొన్నగాని శ్రీనివాసరావు, జివిరమణగుప్తా, వల్లంచెట్ల భాస్కరరావు పాల్గొన్నారు.

## నామా ముత్తయ్య ట్రస్టు ఆధ్వర్యంలో ఖాకీ చొక్కాలు పంపిణీ



*నేలకొండపల్లి, జనవరి 12 (ప్రభాతవార్త):* ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు నామా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నామా ముత్తయ్య ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం నేలకొండపల్లి నందు ఆటో కార్మికులకు బిఆర్ఎస్ జిల్లా నాయకులు చిత్తూరు సింహాద్రియాదవ్, బిఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా నాయకుడు ఖాకీ చొక్కాలను పంపిణీ చేసారు. నామా ముత్తయ్య ట్రస్టు సేవలను వారు ఘనంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, బిఆర్ఎస్ నాయకులు తన్నీరు రవి, ఆటో యూనియన్ నాయకులు పులిపాటి వెంకన్న, తోడేటి ఉపేందర్, బల్లి వెంకన్న, బల్లి వీరయ్య, ఉప్పల నాగయ్య, మందడి రామకృష్ణ, పూసపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద స్పూర్తితో యువత ముందుకు సాగాలి



*నేలకొండపల్లి, జనవరి 12 (ప్రభాతవార్త):* స్వామి వివేకానంద స్పూర్తితో యువత ముందుకు సాగాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సున్నా రవికుమార్ పిలుపు నిచ్చారు. స్వామి వివేకానంద మార్గదర్శకంలో యువత పని చేయాలని ఆయన చెప్పారు. జాతీయ యువజన దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి లోని మండల బిజెపి కార్యాలయం నందు బిజెపి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నూతన ఓటర్ల నమోదు కార్యక్రమంను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, బిజెపి జిల్లా నాయకులు కోటి హనుమంతరావు, భవనాసి దుర్గారావు, మండల బిజెపి ప్రధాన కార్యదర్శులు పాగర్తి సుధాకర్, సూరేపల్లి జ్ఞానరత్నం, మండల బిజెపి నాయకులు నాగాచారి, మన్నె రాధాకృష్ణ, గోపి, బ్రహ్మం, బాజా రామకృష్ణ, సయ్యద్ మోహినుద్దీన్, అల్లు కృష్ణారావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పీవోఎస్ మిషన్ ద్వారానే అమ్మకాలు చేపట్టాలి

*కామేపల్లి, జనవరి 12 (ప్రభాతవార్త):* పీవోఎస్ మిషన్ ద్వారానే అమ్మకాలను చేపట్టాలని ఖమ్మం ఏడీఏ ఏ.శ్రీనివాసరావు కోరారు.కామేపల్లి మండలంలోని ముచ్చర్ల, గోవిందా్రల, మద్దులపల్లి, తాళ్ళగూడెం, జాస్తిపల్లి గ్రామాల్లోని ఫెర్టిలైజర్ దుకాణాలను ఖమ్మం ఏడీఏ ఏ.శ్రీనివాసరావు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ... రైతులు ఎరువులు కొనుగోలు చేసేందుకు ఫెర్టిలైజర్ దుకాణాల వద్దకు ఆధార్ కార్డు తీసుకుని వెళ్ళాలని, సదరు రైతు వివరాలను పీవోఎస్ మిషన్‌లో నమోదు చేయాలని అన్నా రు.రైతు కొనుగోలు చేసిన ఎరువులకు సంబంధించిన రశీదును దుకాణాదారులు విధిగా ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో బి.తారాదేవి, ఏఈవోలు బి.మహేష్, బి.జగదీశ్వర్, కె.ప్రతిభ, మున్నీ, ఉషా తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతికి ఊరెళ్తున్నారా... జరభద్రం...!

**- అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వాలి**
**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**



కొత్తగూడెం క్రైం, జనవరి 12 – ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ దృష్ట్యా చాలా మంది దూర ప్రయాణాలు చేస్తుంటారు... ఇదే అదునుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ప్రజలకు సూచించారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని, రాత్రి వేళల్లో గస్తీ ని ముమ్మరం చేశామని, ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకొని పోలీసు వారికి సహకరించాలని సూచించారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నంబర్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలపాలని, వారి వివరాలను రిజిష్టర్‌లో నమోదు చేసుకొని ఊరెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవడం క్షేమం లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలన్నారు. వీలైతే హోం అలారం సిస్టంను ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని, విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదని, బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదని, తమతో పాటే తీసుకెళ్లాలన్నారు. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలని, విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదన్నారు. అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు.

# రాజకీయ దురుద్దేశ్యంతో బీజేపీ అయోధ్యలో మందిరాన్ని నిర్మించింది

**-సీపీఐ (మావోయిస్టు) రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్**

చర్ల, ప్రభాతవార్త : ఆర్‌ఎస్ఎస్, బీజేపీ, అయోధ్యలో రాజకీయ దురుద్దేశ్యంతో నిర్వహిస్తున్న మతతత్వ రామమందిర ఆవిష్కరణను ప్రజలపై బలవంతంగా రుద్దుతుందని మావోయిస్టు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం పత్రికలకు పంపిన లేఖలో ఈ విధంగా పేర్కొన్నారు. శాస్త్రీయ, ఆచారిత్రక హిందుత్వ సంస్కృతిని భావజాలాన్ని వ్యతిరేకించాలని, సామాజిక, ఆర్థిక, ప్రయోజనాల కోసం భారత ప్రజలను మతాలుగా విడగొట్టి వారి మధ్య ఘర్షణలు సృష్టిస్తున్నా అత్యంత అభివృద్ధి నిరోధక తిరోగమన, బ్రాహ్మణీయ హిందుత్వ ఆధ్యాత్మిక సిద్ధాంతాన్ని ఖండించాలన్నారు. యూపీలోని ఆయోధ్యలో ఆర్‌ఎస్ఎస్, బీజేపీలో అక్రమంగా, అన్యాయంగా నిర్మించిన రామమందిరాన్ని జనవరి 22న మోడీ చేతులమీదుగా ఆవిష్కరిస్తున్నారని, ఈ కార్యక్రమాన్ని అధిక బలంతో కోట్లాది రూపాయల ధనాన్ని ఖర్చు చేసి అతివైభవంగా జరుపుకోవడాన్ని ఆయన ఖండించారు. హిందుత్వ రాజ్య నిర్మాణమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్వహిస్తూ దేశవ్యాప్తంగా ప్రజలను అందులో భాగస్వామ్యాన్ని చేస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రతి ఇంటా జరపాలని పిలుపునిచ్చిందన్నారు. ఇదే ప్రాంతంలో 500ల ఏండ్ల క్రితం ముస్లిం మత ప్రజలు పవిత్రంగా విశ్వసించే బాబ్రి మసీదును నిర్మించుకుని వాళ్ళ విశ్వాసాల ప్రకారం ప్రార్థనలు చేసేవారని, కానీ ఈ స్థలం రాముడు జన్మించిన స్థలం అంటూ అచరిత్రక, కల్పిత కట్టుకథలు సృష్టించి ఆర్‌ఎస్ఎస్ నాయకత్వంలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు సంస్థలు, శక్తులు 1992 డిశంబర్ 2న బాబ్రీ మసీదును హింసాత్మకంగా కూల్చివేసారని అన్నారు.



భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

పత్రికా ప్రకటన

భిన్నత్వంలో ఏకత్వాన్ని గొప్ప చాటుకునే భారతదేశంలో ముస్లిం ప్రజలే వ్యక్తిగత మత విశ్వాసాలను గౌరవించకుండా రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం కాలరాస్తూ విధ్వంసం సృష్టించారని అన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం 9 ఏళ్ళ పాలనలో సామ్రాజ్యవాద అనుకూల ఆర్థిక విధానాలే అమలు చేశారని, నవభారత్ నిర్మాణం పేరుతో మేకిన్ ఇండియా, డిజిటల్ ఇండియా లాంటి పథకాలను రూపొందించి లోకల్ ఫర్ వోకల్ అంటూ మన దేశ కార్పొరేట్ల భాగస్వామ్యంలో దోపిడికి విషాదమైనదార్లు నిలిచారన్నారు. గత రెండు దఫాలుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి రావాలని చూస్తుందని, వారు అధికారంలోకి వస్తే మరింత రెట్టింపున ఫాసిజాన్ని అమలు చేస్తూ కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను దారదత్తం చేస్తుందన్నారు. బీజేపీ అనుసరించే విధానాలు మానవ సమాజానికి ఏ రకంగాను ఉపయోగపడవని, ఈ వర్గ సమాజంలో ఆధిపత్య వర్గాలైన భూస్వామ్య, బడా పెట్టుబడిదారుల సామ్రాజ్యవాదుల ప్రయోజనాలు మాత్రమే నెరవేరుతాయన్నారు. అందుకే ప్రజలారా నిజమైన దేశభక్తులు, జాతీయ వాదులు, ప్రజాస్వామిక వాదులు, లౌకిక శక్తులు, మైనార్టీలు, దళితులు, ఆదివాసీలు, మహిళలు అయోధ్యలో మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజకీయ దురుద్దేశ్యంతో నిర్వస్తున్న మతతత్వ రామమందిర ఆవిష్కరణను ప్రజలపై బలవంతంగా రుద్దుతున్న అశాస్త్రీయ హిందుత్వ సంస్కృతి భావజాలాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రజల కోసం భారత ప్రజలను మతాలుగా విడగొట్టి విధ్వంసాలు సృష్టిస్తున్న అత్యంత అభివృద్ధి నిరోధక బ్రాహ్మణీయ హిందుత్వ ఆధ్యాత్మిక సిద్ధాంతాన్ని తీవ్రంగా ఖండించాలని, ఆర్‌ఎస్ఎస్, బీజేపీ రహిత దేశాన్ని, రాష్ట్రాన్ని నిర్మించడానికి సమర శీల పోరాటాలు, దేశ భక్తి ఉద్యమాలు చేపట్టాలని, భూస్వామ్య, బడా పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేయాలని మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరిట పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు.

## 18న అప్రెంటీస్ షిప్ మేళా

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి12ః ఈ నెల 18న హైదరాబాద్‌లోని అన్వర్ ఉలూమ్ కాలేజీ, న్యూ మల్లేపల్లి నందు బోర్డ్ ఆఫ్ అప్రెంటిస్ ట్రెనింగ్, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్, డిప్లొమా యువత కోసం అప్రెంటిస్ షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు అప్రెంటీస్ షిప్ మేళకు హాజరు కావాలని, ఈ నెల 18 ఉదయం9 గంల నుంచి సాయంత్ర 5 గంల వరకు అన్వర్ ఉలూమ్ కాలేజీ, న్యూ మల్లేపల్లి నందు అప్రెంటీస్ షిప్ ఫెయిర్ ఉంటుందన్నారు. అదేవిధంగా సింగరేణి సంస్థ నందు అప్రెంటీస్ షిప్ చేయుటకు అభ్యర్థులు సింగరేణి వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 9 నుంచి 24 సాయంత్రం 5 గంటలకు నమోదు చేసుకోని హార్డ్ కాపీలను ఏరియాలోని మైన్ ఒకేషనల్ ట్రెనింగ్ సెంటర్‌లో అందజేయాలన్నారు. ఈనెల 18న హైదరాబాద్ అప్రెంటీస్ షిప్ మేళాలో సింగరేణి కౌంటర్‌లో కూడా అందజేయవచ్చని ఆయన తెలిపారు.



## భద్రాద్రి దేవస్థానంకు చేరిన అయోధ్య రాముల అక్షింతలు

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి సన్నిధికి శుక్రవారం అయోధ్య రాముడి అక్షింతలు చేరాయి. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు అయోధ్య నుండి అక్షింతలను తీసుకువచ్చి దేవస్థాన అధికారులకు అర్చకుల సమక్షంలో అందజేశారు. వీరు దేవస్థానంకు చేరుకోగానే అర్చకస్వాములు, అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. అర్చకస్వాముల వేదమంత్రోచ్ఛరణలకు దేవస్థానంలోని భక్తులంతా తన్మయత్వంతో పులకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఏఈవో భవాని రామకృష్ణ, ఈవో సీసీ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ సాయిబాబా పాల్గొన్నారు.

## పర్ణశాలలో ధనుర్మాస వ్రత మహోత్సవాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మం డల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం నందు ధనుర్మాస వ్రత మహోత్సవాల్లో భాగం గా 27వ రోజు శుక్ర వారం విశేషపాశం కూ డారై వేళ్ళు షేరు గోవిందా అనే పాశురాన్ని స్వామి వారికి విన్నవించారు. ఈ సందర్భంగా 108 ఇత్తడి గిన్నెల్లో స్వామి వారికి, ఆండాళమ్మ వారికి పరవాన్నం నివేదన కార్యక్రమాన్ని శాస్త్రయుక్తంగా వేదపండితులు నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష ఆరాధన, అర్చన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ప్రసాద వినియోగాన్ని చేశారు. ఈ నెల 14వ తేదీన ఉదయం 10 గంటల నుండి శ్రీ నందనాథ గోదా కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని, అంతటితో ధనుర్మాస కార్యక్రమాలు పూర్తి అవుతాయని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## రామాలయంలో వైభవోపేతంగా కూడర్తె మహోత్సవం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా 27వ రోజు శుక్రవారం కూడారై ఉత్సవాన్ని అత్యంత భక్తి ప్రపత్తులతో నిర్వహించారు.



లక్ష్మణ సమేత శ్రీసీతారామ మచ ంద్రస్వామి వారిని ఆండాళ్ అమ్మవారిని బేడా మండపం వద్దకు తీసుకుని వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా తయారు చేసిన పరమాన్నం 108 పాత్రలను విశేషంగా స్వామివారికి నివేదించారు. పూజలో పాల్గొన్న మహిళలకు పరమాన్నం ప్రసాదంగా అందజేశారు. అనంతరం ఆండాళ్ అమ్మ తిరువీధి సేవ ఘనంగా నిర్వహించారు. ప్రధాన ఆలయంలో భక్తులకు లక్ష్మణ సమేత శ్రీసీతారామచంద్రస్వామి వారు బంగారు కవచాలతో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా తిరుప్పావై, తిరుపళ్ళేచ్చే అను ద్రవిడ ప్రబంధాలను నివేదన సమయంలో అనుసంధానం చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకస్వాములు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.